VELTHURU TELUGU DAILY

వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ :గురువారం 24.09.2026
సంపుటి : 09 సంచిక : 103, పెజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH www.velthuru.com

కరువు వస్తే బీఆర్ఎస్ లో సంతోషం వెల్లి విరుస్తుంది

నేరేడుచర్ల వెలుతురు సెప్టెంబర్ 23:

యాదాద్రి థర్మల్ కేంద్రంలో
దసరాలోపు పూర్తి స్థాయి విద్యుత్ ఉత్పత్తి

- జీ–9 బొగ్గు లభ్యత లేనప్పుడు ఆ సాంకేతికతతో ప్లాంట్‌ను ఎందుకు నిర్మించారు? : సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరగకపోవడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ప్రశ్నించారు. ఎంసీ ఆర్‌హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో బుధవారం విద్యుత్ శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో యాదాద్రి థర్మల్ కేంద్రం పనితీరు, బొగ్గు సరఫరా, విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై చర్చించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి జీ–9 రకం బొగ్గు అవసరమని అధికారులు సీఎంకు వివరించారు. అయితే సింగరేణి కాలరీస్‌లో జీ–9 బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు లేవని, సమీప భవిష్యత్తులోనూ ఆరకం బొగ్గు సింగరేణి నుంచి లభించే అవకాశం లేదని తెలిపారు.జీ–9 బొగ్గు అందుబాటులో లేనప్పుడు అదే సాంకేతికతతో యాదాద్రి థర్మల్ కేంద్రాన్ని నిర్మిం చారని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ప్రశ్నించారు.

▶ మిగతా2లో

భారతీయ సనాతన విజ్ఞాన సంపద 'ఆయుర్వేదం'

- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న భారతీయ సంప్రదాయ వైద్యం, యోగా
- ఆయుష్ మంత్రిత్వ శాఖ ఏర్పాటుతో భారతీయ వైద్య విధానాలకు పెద్దపీట వేసిన ప్రధాని మోదీ
- ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఆయుర్వేద జీవన శైలిని అలవర్చుకోవాలి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

భారతదేశ సనాతన జీవన విధానం, పురాతన విజ్ఞాన సంపద అయిన ఆయుర్వేదాన్ని, ఇతర సంప్రదాయ వైద్య పద్ధతులను ప్రతి ఒక్కరూ గౌరవించి, తమ నిత్య జీవితంలో అలవర్చుకోవాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. 11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం భారతీయ సంప్రదాయ వైద్య విధానాలకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రత్యేకంగా 'ఆయుష్' (AYUSH – ఆయుర్వేద, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి) విభాగాన్ని ఏర్పాటు చేసిందని కొనియాడారు. నేడు

ఆయుష్ రంగంలో చికిత్సలతో పాటు పరిశోధనలకు కూడా భారీ ఎత్తున నిధులు కేటాయిస్తూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రాచీన కాలంలో మహర్షి పతంజలి అందించిన యోగా నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా మారి ప్రపంచమంతటా ఆదరణ పొందుతోందన్నారు.

"ఎల్ నినో ఎఫెక్ట్ - సాగునీటి రంగం , వ్యవసాయం" అంశంపై జరిగిన కార్యక్రమానికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

ఖైరతాబాద్ లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవన్ లో "ఎల్ నినో ఎఫెక్ట్ – సాగునీటి రంగం&వ్యవసాయం" అంశంపై జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నల్లగొండ కు చెందిన ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి,ఆయన సేవలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం కోటిరెడ్డి మెమోరియల్ అవార్డు గ్రహీతలను సన్మానించి, అవార్డు లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ..ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి

గారి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తున్నాను. కోటిరెడ్డి గారు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న నల్లగొండ నియోజకవర్గంలో తిప్పర్తి మండల వాస్తవ్యులు..

▶ మిగతా2లో

అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు.. కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

- రెడ్ అలర్ట్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 23:

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ప్రతి జిల్లాలో 24 గంటలూ అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు తక్షణ సహాయం అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల నుంచి

వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాగులు, చెరువులు, వరద ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.

రాజకీయాల పరమార్థం నిస్వార్థ ప్రజాసేవే

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- నాగోల్‌లో ఘనంగా బీజేవైఎం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
- ప్రధాని నరేంద్ర మోదీ గారి స్ఫూర్తితో తెలంగాణవ్యాప్తంగా 25 వేల మంది యువత రక్తదానం చేయడం అభినందనీయం.

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

రాజకీయాలు అంటే కేవలం ఎన్నికలు, ఓట్లు మాత్రమే కాదని, సమాజ హితం కోసం నిస్వార్థ సేవ చేయడ

మే ప్రజాప్రతినిధికి నిజమైన సంతృప్తినిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రజాప్రతినిధిగా (ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా) ప్రజా జీవితంలో 25 వసంతాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని, 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో నాగోల్‌లో బుధవారం భారీ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

▶ మిగతా2లో

సత్యతేజకు టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సన్మానం

- జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన AKF 24వ జూనియర్ & U21 ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో నిర్వహించిన AKF 24వ జూనియర్ & U21 ఛాంపియన్‌షిప్–2026లో తెలంగాణ కు చెందిన కరాటే క్రీడాకారిణి బ్రహ్మదండి సత్యతేజ అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారు. 66 కేజీల విభాగం

వ్యక్తిగత కుమిటే (Individual Kumite) లో సత్యతేజ ఈ ఘనత సాధించారు.అంతర్జాతీయ వేదికపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించి పతకం సాధించిన సత్యతేజను హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ స్పోర్ట్స్ కరాటే దూ అసోసియేషన్ అధ్యక్షులు, టీపీసీసీ చీఫ్,

▶ మిగతా 2లో

జూరాల నీటి విడుదలకు కృషి చేసిన మంత్రులకు రైతుల ఘన స్వాగతం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడి ఎగువ నుండి జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల జరిగేలా కృషి చేసిన రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే లు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి లకు రైతులు ఘన స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మంత్రులను రైతులు పూల బొకేలు అందజేసి, శాలువాలు కప్పి సత్కరించారు. జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల కోసం రైతుల తరపున మంత్రులు చేసిన చొరవకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి కోసం ఎదురుచూస్తున్న ఆయకట్టు రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని వెంటనే స్పందించిన మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జూరాలకు నీటి విడుదలకు
కర్ణాటక సీఎం సానుకూల స్పందన

- రెండు దఫాలుగా కర్ణాటక సీఎంతో భేటీ అయిన మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావులు
- జూరాల ప్రాజెక్టు వద్ద నీటి మట్టం, సాగునీటి కోసం ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీఎంకు వివరించిన మంత్రులు
- 10 రోజుల పాటు వారాబంధీ విధానంలో నీటిని విడుదల చేస్తామని కర్ణాటక సీఎం హామీ
- తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కర్ణాటక ప్రభుత్వ సహకారం
- నేడే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల, దక్షిణ తెలంగాణ లో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో నిన్న సాయంత్రం, ఇవాళ ఉదయం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసి పరిస్థితులను వివరించామని తెలంగాణ మంత్రులు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో జరిగిన సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, జూరాల ప్రాజెక్టు వద్ద నీటి మట్టం, సాగునీటి కోసం ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించామని తెలిపారు.

మానకొండూరు చెరువు వద్ద
వినాయక నిమజ్జనం ప్రారంభం

- నిమజ్జన వేడుకలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- భక్తులు సంయమనంతో.. జాగ్రత్తగా వేడుకలు జరుపుకోవాలి
- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కరీంనగర్, వెలుతురు సెప్టెంబర్ 23:

కరీంనగర్ జిల్లా మానకొండూరు చెరువు వద్ద వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

జూరాలకు నీటి విడుదలకు కర్ణాటక సీఎం సానుకూల స్పందన

- రెండు దఫాలుగా కర్ణాటక సీఎంతో భేటీ అయిన మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావులు
- జూరాల ప్రాజెక్టు వద్ద నీటి మట్టం, సాగునీటి కోసం ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీఎంకు వివరించిన మంత్రులు
- 10 రోజుల పాటు వారాబంధీ విధానంలో నీటిని విడుదల చేస్తామని

కర్ణాటక సీఎం హామీ

- తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కర్ణాటక ప్రభుత్వ సహకారం
- నేడే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

▶ మిగతా4లో

కరువు వస్తే బీఆర్ఎస్‌లో సంతోషం వెల్లి విరుస్తుంది

- ఎల్‌నినోను కూడా రాజకీయ ఆయుధంగా మార్చి విషప్రచారం
- "ఆకాశంలో ఎల్‌నినో వర్షాలను అడ్డుకుంటే.. భూమిపై బీఆర్ఎస్ అబద్ధాల వరద పారిస్తోంది"
- రైతు కన్నీటిలో ఓట్లు వెతకడం నీచ రాజకీయం
- కర్ణాటక సీఎం డి.కె. శివకుమార్‌తో మంతనాలు——సానుకూల స్పందన
- సాగు చేసిన పంటలను కాపాడతాం.. వేసవిలో మంచినీటి ఎద్దడి రానివ్వం
- పార్టీకి కార్యకర్తలు, నాయకులే వెన్నెముక
- రూ.26.93 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నేరేడుచర్ల వెలుతురు సెప్టెంబర్ 23:

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న వేళ రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్——కరువు రావాలని, పంటలు ఎండిపోవాలని కోరుకుంటూ పైశాచికానందం పొందేందుకు ప్రయత్నిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు.ప్రకృతి కారణంగా ఏర్పడిన వర్షపాత లోటును కూడా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరిస్తూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన దుయ్యబట్టారు. రైతుల కష్టాన్ని రాజకీయ పెట్టుబడిగా మార్చుకోవడం బాధ్యతాయుతమైన ప్రతిపక్ష లక్షణం కాదని మండిపడ్డారు.నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో రూ.26.40 కోట్ల వ్యయంతో నిర్మించిన నేరేడుచర్ల–దూపాడు డబుల్ రోడ్డును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అదే కార్యక్రమంలో రూ.20 లక్షలతో నిర్మించిన జానల్‌దిన్నె గ్రామపంచాయతీ భవనం, రూ.33 లక్షలతో నిర్మించిన నేరేడుచర్ల గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. మొత్తం రూ.26.93 కోట్ల అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులపై నిప్పులు చెరిగారు."ఎల్‌నినో అనేది కాంగ్రెస్ కార్యాలయంలో పుట్టిన పదం కాదు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని ప్రభావితం చేసే శాస్త్రీయ పరిణామం. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు సాధారణం కంటే వేడెక్కినప్పుడు ప్రపంచ వాతావరణ నమూనాలు మారుతాయి. భారత రుతుపవనాలపైనా దాని ప్రభావం పడుతుంది. ఈసారి కొన్ని కీలక దశల్లో వర్షపాతం దాదాపు 40 శాతం వరకు తగ్గింది. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి ప్రభుత్వంపై విషప్రచారం చేయడం బీఆర్ఎస్ రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనం" అని విమర్శించారు."ఆకాశంలో ఎల్‌నినో వర్షాలను అడ్డుకుంటే.. భూమిపై బీఆర్ఎస్ అబద్ధాల వరద పారిస్తోంది. రైతు పొలంలో పంట ఎండిపోతే ప్రభుత్వానికి బాధ కలుగుతుంది; బీఆర్ఎస్‌కు మాత్రం రాజకీయ అవకాశం కనిపిస్తోంది. రైతు కన్నీటిలో ఓట్లు వెతకడం కంటే నీచమైన రాజకీయం మరొకటి ఉండదు" అంటూ విరుచుకుపడ్డారు.వర్షాలను ఎవరూ స్విచ్ వేసి కురిపించ లేరని, అయితే అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కనూ కాపాడి ప్రజల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. జలాశయాల్లో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ సాగు చేసిన పంటలను కాపాడడం, రాబోయే వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూడడం కోసం ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో పనిచేస్తోందన్నారు."సమస్య వచ్చినప్పుడు పరిష్కారాన్ని వెతికేది కాంగ్రెస్ ప్రభుత్వం. సమస్య మరింత పెరగాలని కోరుకునేది బీఆర్ఎస్. మేము రైతు పంటను కాపాడేందుకు నీళ్ల కోసం రాష్ట్రాల తలుపులు తడుతున్నాం. వాళ్లు మాత్రం హైదరాబాద్‌లో కూర్చొని అబద్ధాల వరద పారిస్తున్నారు" అని దుయ్యబట్టారు.జూరాల ఆయకట్టు కింద సాగు చేసిన పంటలను కాపాడేందుకు కర్ణాటక నుంచి నీటిని విడుదల చేయించే అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌తో మంతనాలు జరిపినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. తనకున్న వ్యక్తిగత స్నేహాన్ని తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం వినియోగించానని చెప్పారు. తెలంగాణ విజ్ఞప్తికి డి.కె. శివకుమార్ సానుకూలంగా స్పందించారని, నీటి లభ్యతను పరిశీలించి సహకరించేందుకు హామీ ఇచ్చారని వివరించారు."మేం కర్ణాటకతో మాట్లాడి నీళ్లు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. బీఆర్ఎస్ నేతలు మాత్రం రైతుల వద్దకు వెళ్లి భయం సృష్టిస్తున్నారు. మాకు రాజకీయాల కంటే పంటలు ముఖ్యం; ప్రచారం కంటే ప్రజల ప్రాణాలు ముఖ్యం" అని స్పష్టం చేశారు. ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలను కాపాడేందుకు ప్రభుత్వం సర్వశక్తులూ ఒడ్డుతుందని చెప్పారు. అవసరమైన చోట నీటి విడుదల, ప్రత్యామ్నాయ వనరుల వినియోగం, జలాశయాల సమర్థ నిర్వహణపై నీటిపారుదల శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. "సాగు చేసిన పంటలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనాథలుగా వదిలిపెట్టం. రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. వేసవిలో ప్రజల గొంతు ఎండకుండా మంచినీటి సరఫరాకు ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తున్నాం. ప్రకృతిని శాసించలేకపోవచ్చు.. కానీ ప్రజలను కాపాడే బాధ్యత నుంచి ఒక్క అడుగు కూడా వెనక్కి వెళ్లం" అని ప్రకటించారు. హైదరాబాద్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ' సన్నాహక సమావేశం ఉన్నప్పటికీ నేరేడుచర్ల–దూపాడు రహదారి ప్రారంభోత్సవానికి ప్రత్యేకంగా హాజరయ్యానని మంత్రి తెలిపారు. ఈ రహదారిని ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. నూతన డబుల్ రోడ్డు నిర్మాణంతో నేరేడుచర్ల తోపాటు పత్తేపురం, వైకుంఠపురం, రామలక్ష్మీపురం, మేడారం, బక్కయ్యగూడెం, దూపాడు గ్రామాల ప్రజలకు రవాణా సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. "ఈ ప్రాంతంతో నాకు ఉన్నది కేవలం రాజకీయ సంబంధం కాదు——ప్రజలతో పెనవేసుకున్న ఆత్మీయ అనుబంధం. మీ శ్రమ, చెమట, ప్రేమ, ఆదరాభిమానాలతోనే నేను ఆరు సార్లు శాసనసభకు, ఒకసారి లోక్‌సభకు ఎన్నికయ్యాను. మీ రుణాన్ని అభివృద్ధితోనే

తీర్చుకుంటాను" అని పేర్కొన్నారు. పార్టీకి కార్యకర్తలు, నాయకులే వెన్నెముక అని మంత్రి అన్నారు. వారి కృషి, ప్రజల విశ్వాసంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఇటీవల నిర్వహించిన కోదాడ మెగా జాబ్ మేళా విజయవంతం కావడం ఈ ప్రాంత యువతపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. "రోడ్లు, భవనాలు నిర్మించడం అభివృద్ధిలో ఒక భాగం. కానీ ఒక యువకుడికి ఉద్యోగం వచ్చి, అతని కుటుంబంలో వెలుగు నిండితే అంతకంటే గొప్ప సంతృప్తి మరొకటి ఉండదు. కోదాడ మెగా జాబ్ మేళా విజయం ప్రజల ప్రభుత్వం ఏ విధంగా పనిచేస్తుందో నిరూపించింది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, రైతుల రక్షణ, యువతకు ఉపాధి, గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న అవాస్తవ ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భారతీయ సనాతన విజ్ఞాన సంపద 'ఆయుర్వేదం':

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

ప్రాచీన కాలంలో మహర్షి పతంజలి అందించిన యోగా నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా మారి ప్రపంచమంతటా ఆదరణ పొందుతోందన్నారు. ఇటీవల తాను ఐర్లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ లిమరిక్‌ను సందర్శించినప్పుడు, అక్కడి అధ్యాపకులు సైతం యోగా ద్వారా తమ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను అధిగమించామని చెప్పడం భారతీయ విజ్ఞానానికి దక్కిన ప్రపంచ స్థాయి గుర్తింపునకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ రాయబార కార్యాలయాల ద్వారా కూడా యోగా తరగతులు నిర్వహిస్తుండటం మనందరికీ గర్వకారణమన్నారు.ఏ వైద్య విధానం కూడా మరొకదానికంటే తక్కువ కాదని, అన్ని వైద్య పద్ధతులకు వాటిదైన ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన జిందా తిలిస్మాత్ మొదలుకొని, ఆధునిక వైద్యంలో సైతం ఆయుర్వేద మూలికలను సిఫారసు చేస్తుండటం వరకు భారతీయ వైద్యం తన శక్తిని నిరూపించుకుంటూనే ఉందన్నారు. కామెర్లు (జాండిస్) వంటి వ్యాధులకు ఆయుర్వేదంలో ఉన్నంత ప్రభావవంతమైన చికిత్స మరెక్కడా లేదని చెబుతారని, అలాగే కరోనా మహమ్మారి సమయంలో అల్లోపతి వైద్యులు సైతం ఆయుర్వేద కషాయాన్ని సిఫారసు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పురాతన భారతదేశంలోనే శస్త్రచికిత్సలు, అవయవ మార్పిడి వంటి ఆధునిక వైద్య ప్రక్రియల మూలాలు ఉన్నాయని చారిత్రక ఆధారాలు స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. అయితే గతంలో బ్రిటిష్, మొఘల్ పాలకుల కాలంలో మన దేశీయ వైద్య జ్ఞానం తీవ్ర నిర్లక్ష్యానికి, వినాశనానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు."ఆరోగ్యమే మహాభాగ్యం" అని గుర్తుచేస్తూ, వ్యాధులు వచ్చాక చికిత్స తీసుకోవడం కంటే వ్యాధులు రాకుండా ముందుగానే అప్రమత్తంగా ఉండే నివారణా వైద్యంగా (Preventive Healthcare) ఆయుర్వేదం విశిష్టమైన పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. నేడు ప్రజలు కేవలం చికిత్సగానే కాకుండా ఒక సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవన విధానంగా ఆయుర్వేదాన్ని స్వీకరిస్తున్నారని చెప్పారు. ఏ వైద్య విధానమైనా చిరస్థాయిగా నిలవాలంటే నిరంతర పరిశోధన ఎంతో కీలకమని, ఆ దిశగా ఆయుర్వేదంలో మరిన్ని పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు.ఇదే సందర్భంగా, ఆయుర్వేద విద్యార్థులు తమ న్యాయమైన స్టైపెండ్ పెంపు కోసం ఆందోళన చేస్తున్న సమయంలో తాను స్వయంగా వారి క్యాంపస్‌కు వెళ్లి మద్దతు తెలిపిన విషయాన్ని ఎన్. రామచందర్ రావు గుర్తుచేశారు. విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం సరైన పద్ధతిలో పోరాడి సాధించుకోవడం చాలా గొప్ప విషయమని, వారి డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం సంతోషకరమని పేర్కొన్నారు. వైద్య విద్యార్థులు, యువత భవిష్యత్తులో భారతీయ వైద్య విజ్ఞానాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.

రాజకీయాల పరమార్థం నిస్వార్థ ప్రజాసేవే: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రజాప్రతినిధిగా (ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా) ప్రజా జీవితంలో 25 వసంతాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని, 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో నాగోల్‌లో బుధవారం భారీ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడంతో పాటు స్వయంగా రక్తదానం చేసి యువతలో ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా శ్రీ ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ, రాజకీయాలు అంటే కేవలం ఎన్నికలు, ఓట్లు, రాజకీయ కార్యకలాపాలకే పరిమితం కాకూడదని, సమాజ హితం కోసం నిస్వార్థ సేవ చేయడమే రాజకీయ నాయకత్వానికి అసలైన పరమార్థమని స్పష్టం చేశారు. ప్రతి రాజకీయ నాయకుడి ఆలోచనా విధానంలో ప్రజాసేవ అంతర్భాగం కావాలని, సమాజానికి మేలు చేసినప్పుడే అంతర్గతంగా నిజమైన సంతృప్తి, సంతోషం లభిస్తాయని పేర్కొన్నారు.శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం, అలాగే ఆయన 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ప్రజల్లో సేవా భావాన్ని మరింత పెంపొందించాలనే సంకల్పంతోనే ఈ 'సేవా సంకల్ప్ అభియాన్'ను చేపట్టినట్లు తెలిపారు. ప్రధాని మోదీ గారు విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, దేశవ్యాప్తంగా ఐఐటీలు, ఎయిమ్స్, ఐఐఎంలతో పాటు ఉన్నత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల సంఖ్యను భారీగా పెంచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారని కొనియాడారు. విద్యార్థులు, యువత సంక్షేమానికి మోదీ ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశాన్ని ప్రగతి పథంలో నిలుపుతున్నాయన్నారు.మోదీ గారి నిరంతర దేశసేవను ఆదర్శంగా తీసుకుని యువత సేవా రంగంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బీజేవైఎం ఆధ్వర్యంలో తెలంగాణవ్యాప్తంగా ఏకంగా 25 వేల మంది యువతీయువకులు రక్తదానం చేసి వేలాది మంది ప్రాణాలను నిలబెట్టే మహత్తర క్రతువుకు శ్రీకారం చుట్టడం ఎంతో ప్రశంసనీయమని అభినందించారు. తాను కూడా విద్యార్థి దశ నుంచే అనేకసార్లు రక్తదానం చేశానని, ఇతరుల ప్రాణాలు కాపాడేందుకు చేసే రక్తదానం జీవితంలో వెలకట్టలేని సంతృప్తిని ఇస్తుందని గుర్తుచేశారు. ఈ స్ఫూర్తిని ఇలాగే కొనసాగిస్తూ, రాష్ట్రంలోని మరింత మంది యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని రాంచందర్ రావు గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ గారు, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య గారు, బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్.గౌతం రావు గారు, వీరేందర్ గౌడ్ గారు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు గారు, బండ కార్తీక రెడ్డి గారు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే గారు, రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ గారు, బీజేవైఎం రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

యాదాద్రి థర్మల్ కేంద్రంలో దసరాలోపు పూర్తి స్థాయి విద్యుత్ ఉత్పత్తి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

బొగ్గు గనులకు సమీపంలో పిట్‌హెడ్ ప్లాంట్‌గా నిర్మించకుండా దూర ప్రాంతంలో యాదాద్రి థర్మల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కారణాలను వారు ఆరా తీశారు. దూర ప్రాంతం నుంచి బొగ్గును తరలించడం వల్ల రాష్ట్రంపై పడుతున్న అదనపు ఆర్థిక భారం ఎంత అని అధికారులను ప్రశ్నించారు. యాదాద్రి థర్మల్ కేంద్రాన్ని పిట్‌హెడ్‌లో కాకుండా దూరంగా నిర్మించడానికి అప్పటి రాజకీయ నిర్ణయాలే కారణమని అధికారులు వివరించినట్లు తెలిపారు. యాదాద్రి కేంద్రానికి బొగ్గు సరఫరా చేయడం వల్ల తెలంగాణ రాష్ట్రంపై సుమారు రూ.40 వేల కోట్ల అదనపు భారం పడుతోందని అధికారులు వెల్లడించారు. సింగరేణి నుంచి జీ–9 బొగ్గు సరఫరాకు ఉన్న అవకాశాలపై సీఎం, డిప్యూటీ సీఎం ఆరా తీశారు. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడం వల్ల జీ–9 బొగ్గును సింగరేణి సరఫరా చేయలేకపోయిందని అధికారులు వివరించారు. ఇప్పటికే సింగరేణిలో 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మహానది కోల్‌ఫీల్డ్స్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలుకు తక్షణ చర్యలు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో తక్షణమే చర్చించాలని సీఎం, డిప్యూటీ సీఎంకు సూచించారు. దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, ట్రాన్స్‌కో సీఎండీ డి. కృష్ణ భాస్కర్, టీజీఆర్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, జెన్‌కో సీఎండీ ఎస్. హరీష్, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (పీడబ్ల్యూ&ఏ) పి. గౌతమ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

"ఎల్ నినో ఎఫెక్ట్ - సాగునీటి రంగం , వ్యవసాయం" అంశంపై జరిగిన కార్యక్రమానికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

- తిప్పర్తి వెళ్తే కోటిరెడ్డి గారు గుర్తుకు వస్తారు...
- కోటిరెడ్డి లాగే ఆలోచించే వ్యక్తి రిటైర్డ్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి గారు
- నిజాయితీకి మారుపేరు శ్యామ్ ప్రసాద్ రెడ్డి
- బ్రాహ్మణ వెల్లెంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నీళ్లు చూస్తుంటే శ్యామ్ ప్రసాద్ గుర్తుకు వస్తారు....
- ఇంజనీర్ విభాగంలో ప్రముఖులైన వీరు నల్గొండ జిల్లాలో పుట్టడం చాలా సంతోషం
- తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్ట్ ల నిర్మాణంలో కృషి చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య దగ్గర నుండి ఇంజనీర్లందర్నీ ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాను
- ఇంజనీర్లు లేనిదే దేశం లేదు... వ్యవసాయం రంగంలో ఇంజనీర్ల పాత్ర చాలా కీలకమైనది
- కరోనా లాగే నేడు ఎల్ నినో కరువు పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో వచ్చింది
- ఎల్ నినో వల్ల వర్షాలు లేక..రైతుల పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నది... కరువును ఎదుర్కునేందుకు ప్రభుత్వానికి మీరందరూ సూచనలివ్వాలి
- ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుగా తాగునీటికి ప్రాధాన్యత ఇస్తుంది
- SLBC సొరంగం ప్రాజెక్ట్ పట్టుబట్టి నాడు వైస్సార్ హయంలో సాధించాను
- SLBC సొరంగం పూర్తి చేయడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఇంజనీర్ల పాత్ర కీలకమైనది
- సీ.ఈ గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి పనులు వేగంగా జరుగుతున్నాయి
- SLBC సొరంగ మార్గం పూర్తయితే ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం,గ్రావిటి పైన రెండు పంటలకు నీళ్లు ఇవ్వవచ్చు
- SLBC సొరంగ మార్గం పూర్తి అయితే నా జన్మధన్యం అవుతుంది
- అందరు చేసే వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలి
- నా R&B శాఖ ద్వారా,సీతక్క పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మొదటి ఫేజ్ లో 20వేల కోట్లతో HAM రోడ్లు నిర్మిస్తున్నాం
- ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేయనున్నాం
- ప్రతి గ్రామం నుండి మండలానికి,మండలం నుండి జిల్లా కేంద్రానికి కనెక్టివిటీ పెంచేలా...సింగిల్ లేన్ నుండి డబుల్ రోడ్, ఫోర్ లేన్ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నాం.

అవార్డు గ్రహీతలు:

1.చంద్రమౌళి,చీఫ్ ఇంజనీర్ రిటైర్డ్

2.శ్రీపతి నరసింహ రెడ్డి,మాజీ అధ్యక్షులు జాతీయ భవనాల అసోసియేషన్

ఈ కార్యక్రమంలో చీఫ్ సైంటిస్ట్ మురళి,FIE చైర్మన్ Prof రమణ నాయక్, సెక్రటరీలు వెంకటేశం,రమేష్ పాల్గొన్నారు.

సత్యతేజకు టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సన్మానం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

అంతర్జాతీయ వేదికపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించి పతకం సాధించిన సత్యతేజను హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ అధ్యక్షులు, టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. తెలంగాణలో క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు."తెలంగాణలో కరాటే క్రీడ వేగంగా దూసుకెళ్తుందనడానికి సత్యతేజ సాధించిన అంతర్జాతీయ పతకమే నిదర్శనం" అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సత్యతేజ భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి తెలంగాణతో పాటు దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. AKF 24వ జూనియర్ & U21 ఛాంపి యన్‌షిప్‌లో తెలంగాణ నుంచి పతకం సాధించిన తొలి మహిళా క్రీడాకారిణిగా సత్యతేజ రికార్డు సృష్టిం చారు. అంతర్జాతీయ స్థాయిలో ఆమె కనబరిచిన ప్రతిభ తెలంగాణ కరాటే

రంగానికి గర్వకారణంగా నిలిచింది.సత్యతేజ సాధించిన విజయంపై ఆమె వ్యక్తిగత కోచ్, ఇండియా కోచ్ కీర్తన్ కొండూరు, స్టేట్ జనరల్ సెక్రటరీ రామస్వామి, ఆమె తల్లిదండ్రులు బ్రహ్మదండి రమేష్, స్వర్ణలత హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ

ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక పర్యటన

- విద్యార్థులతో ముఖాముఖి.. సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి
- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు

హుస్నాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల, హాస్టల్‌లోని వసతులను పరిశీలించి విద్యార్థులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులను వేర్వేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు తెలిపిన సమస్యలను మంత్రి స్వయంగా నోట్ చేసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులతో కలిసి ప్రతిరోజూ సిబ్బందిలో ఒకరు భోజనం చేయాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.విద్యార్థులతో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేసి భోజనం, వసతులపై వారి అభిప్రాయాలను తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై భోజనానికి సంబంధించి విద్యార్థుల నుంచి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాను హుస్నాబాద్ వచ్చినప్పుడు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తాననీ విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకుంటాననీ ,విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా నాకు చెప్పే హక్కు ఉంది. నేను మీ గార్డియన్‌గా ఉంటాను" అని మంత్రి విద్యార్థులతో అన్నారు. బాయ్స్ హాస్టల్‌లో బాత్రూమ్ తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు, మంచి ఆహారం, రవాణా సదుపాయాలు కల్పించడం తన బాధ్యత అని తెలిపారు.విద్యార్థులు కోరుతున్న బస్సు, రవాణా సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల డిపాజిట్‌కు సంబంధించిన సమస్య లేదని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు లైబ్రరీ సమస్యను పరిష్కరించాలని మంత్రి సూచించారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన స్పోర్ట్స్ కిట్లను అందిస్తామని మంత్రి తెలిపారు. సమీపంలోనే స్టేడియం ఉన్నందున విద్యార్థులు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల పోటీలు, ఇతర సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని మంత్రి సూచించారు. డ్రగ్స్, శాంతిభద్రతలపై పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు."గంజాయి, డ్రగ్స్ వంటి దురలవాట్లు మన దగ్గరకు కూడా రానివ్వొద్దు. వ్యక్తిగత క్రమశిక్షణ ఎంతో అవసరం" అని మంత్రి విద్యార్థులకు సూచించారు. కళాశాలలో ప్రతిభ కనబరిచే టాపర్లకు ల్యాప్‌టాప్‌లు అందిస్తామని మంత్రి ప్రకటించారు. సైకిళ్లు లేని విద్యార్థులకు సైకిళ్లు అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థులకు క్యాంపస్ సెలెక్షన్స్, ప్లేస్‌మెంట్స్ తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్లతో మోటివేషనల్ క్లాసులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని విద్యార్థులను ఉన్నత విద్య కోసం కళాశాలకు పంపించారని మంత్రి గుర్తు చేశారు."మీ ధ్యాస మొత్తం విద్యపై ఉండాలి. మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి. తల్లిదండ్రులకు, యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలి" అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మంచి వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. మంచి ఆహారం, అకామిడేషన్, రవాణా కల్పించడం తన బాధ్యత అని, మంచి బోధన, స్టడీ ఫ్యాకల్టీని అందించడం అధ్యాపకుల బాధ్యత అని, మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం విద్యార్థుల బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. తాను కూడా విద్యార్థి దశలోనే ప్రజా జీవితంలోకి వచ్చానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు."1987 లో డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్‌గా గెలిచి విద్యార్థి సంఘం నాయకుడిగా నా ప్రస్థానం ప్రారంభమైంది. అక్కడి నుంచి ప్రజా జీవితంలో కొనసాగుతూ ఈ స్థాయికి వచ్చాను. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు" అని మంత్రి అన్నారు.హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల, హాస్టల్ భవనాలకు ఏడాది కాలంలోనే శంకుస్థాపన చేసుకున్నామని, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇటీవల జరిగిన సర్వేలను ప్రస్తావిస్తూ, ఉన్నత విద్య అభ్యసించిన కుటుంబాల్లో తదుపరి తరాలు కూడా విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. విద్య ద్వారానే విద్యార్థులు తమ జీవితాల్లో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, లక్ష్యంతో చదువుకుని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి

దిద్దుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్, అధ్యాపకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మేనేజ్‌మెంట్ విద్య భవిష్యత్తుపై పుస్తకాన్ని విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

మేనేజ్‌మెంట్ విద్య భవిష్యత్తుపై పుస్తకాన్ని విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్మేనేజ్‌మెంట్ విద్య, సాంకేతికత మరియు వికసిత్ భారత్–2047 భవిష్యత్ దిశలను ప్రతిబింబించే "The Next Twenty Years – Management Education, Technology and Vikshit Bharat 2047" పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (TGCHE) చైర్మన్ ప్రొఫెసర్ (డా.) బాలకిష్ట రెడ్డి విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ మేనేజ్‌మెంట్ నిపుణులు, హైదరాబాద్‌లోని ICBM–School of Business Excellence డైరెక్టర్ జనరల్ మరియు Association of Indian Management Schools (AIMS) ట్రెజరర్ ప్రొఫెసర్ పి. నారాయణ రెడ్డి రచించారు. వేగంగా మారుతున్న సామాజిక, ఆర్థిక, సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా విద్యా సంస్థల్లో బోధన, అభ్యసనం, నాయకత్వానికి సంబంధించిన ప్రాథమిక విధానాలను పునఃపరిశీలించాల్సిన అవసరాన్ని ఈ పుస్తకం వివరిస్తుంది. సమగ్ర విద్య, దీర్ఘకాలిక నైపుణ్యాలు, చైతన్యపూర్వక అభ్యసనకు ప్రాధాన్యతనిస్తూ, భవిష్యత్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని పుస్తక రచయిత సూచించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకిష్ట రెడ్డి తెలంగాణ ఉన్నత విద్యా రంగంలోని ప్రస్తుత పరిస్థితులపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను ఉద్యోగావకాశాలకు సిద్ధం చేయడంతో పాటు, ప్రస్తుత పాఠ్యాంశాల్లో సాంకేతికతను సమగ్రంగా అనుసంధానించేందుకు టీజీసీహెచ్ఈ చేపడుతున్న వినూత్న చర్యలను ప్రొఫెసర్ పి. నారాయణ రెడ్డి, AIMS ప్రతినిధులకు వివరించారు. మేనేజ్‌మెంట్ విద్యాభివృద్ధికి సంబంధించి జరిగిన చర్చల్లో భాగంగా, తెలంగాణలో మేనేజ్‌మెంట్ విద్య పరిస్థితిపై సమగ్ర స్థితిగతుల నివేదికను (Status Report) టీజీసీహెచ్ఈకి సమర్పించేందుకు AIMS అంగీకరించింది. అలాగే, టీజీసీహెచ్ఈ రూపొందిస్తున్న వినూత్న కార్యక్రమాల్లో, ముఖ్యంగా ఏవియేషన్ మేనేజ్‌మెంట్ రంగంలో, అవసరమైన నిపుణులను రిసోర్స్ పర్సన్‌లుగా అందించేందుకు AIMS ప్రతినిధులు ముందుకు వచ్చారు. తెలంగాణ విద్యార్థులు మరియు మేనేజ్‌మెంట్ అధ్యాపకుల కోసం శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు కూడా AIMS ప్రతినిధులు సంసిద్ధత వ్యక్తం చేశారు. మేనేజ్‌మెంట్ విద్యలో నైపుణ్యాభివృద్ధికి టీజీసీహెచ్ఈ చేపడుతున్న కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో AIMS ట్రెజరర్ ప్రొఫెసర్ పి. నారాయణ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. Association of Indian Management Schools (AIMS) ఒక లాభాపేక్షలేని సంస్థ. దేశవ్యాప్తంగా సుమారు 700 మేనేజ్‌మెంట్ పాఠశాలలు దీనిలో సభ్యులుగా ఉన్నాయి. గత నాలుగు దశాబ్దాలుగా పలు అంతర్జాతీయ వేదికలపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న AIMS, ప్రపంచంలోని ప్రముఖ బిజినెస్ స్కూల్స్ నెట్‌వర్కింగ్ సంస్థల్లో ఒకటిగా కొనసాగుతోంది. నాణ్యమైన మేనేజ్‌మెంట్ విద్య, అధ్యాపకుల శిక్షణ మరియు అభివృద్ధి, మేనేజ్‌మెంట్ పరిశోధన, పాఠ్యాంశాల అభివృద్ధి, అలాగే మేనేజ్‌మెంట్ విద్యా సంస్థల అక్రిడిటేషన్ ప్రక్రియకు సహకారం అందించడం వంటి కార్యక్రమాలను AIMS నిర్వహిస్తోంది. చైర్మన్, టీజీసీహెచ్ఈ

ఈ నెల సెప్టెంబర్ 30న ఫార్మసిస్ట్ మరియు అసిస్టెంట్ ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్-మేళా

- 50 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 23:

ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 50 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన 18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (UEI &GB/ MCC)ఒక ప్రకటనలో తెలియజేసింది రూ.16,583 నుండి రూ.25,000 వేల వరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు టి. రఘుపతి, HR (Ph.No.8247656356) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో,(UEI&GB /MCC)వద్ద నేరుగా సెప్టెంబర్ 30,2026 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

" సమస్తం సమాజమే "

పల్లెలన్నీ తిరిగి పలుగురాళ్ల
పదాలను ఏరుకొచ్చి గుండె ఊపిరితో
కలిపి
మనుసు బిగువుతో కంటి నీటి
జిగురుతో..
కాలంతో ముడివేసి వడిపెట్టి
బలమైన భావమనెడి వడిసెలతో
విసిరి కొట్టితే!..
సమాజం పై ముసిరిన
అన్నిరకాల చీడ పీడ స్వార్ధ దోపిడీ...
సమూలంగా కొట్టుకుపోవాలి!..
అందుకే అరికట్టడానికి
ఆయుధాలతోసమాజం మధ్యన
మంచె వేసుకొని కూర్చున్నా
కంచె దాటివచ్చేమానవచీడను
కనిపెట్టి
సరికొత్త ఆయుధంతో నిర్మూలిస్తా
అప్పుడప్పుడు ఎదురు దెబ్బలు
తగులుతాయి..
అపవాదాలు అపార్థాలు అడ్డుప
డతాయి
ఓ విప్లవాత్మక మార్పుకోసం నిత్యం
పోరాటమే
సమాజం గుండెపై సాహిత్యపు జెండా
పాతుతా
మానవత్వపు మనుగడకు ఊపిరి పోస్తా
ఓ సామూహిక సాహిత్యపుశక్తి
స్వరూపంతో
రణానికి సిద్ధంగా మంచెపై నిలబడి
వంచించే శక్తులను దాటిస్తా సా
హిత్యాన్ని నిర్వచిస్తూ సమాజానికి
మకుటమై నిలబడుతా
సమాజానికి ఊతమై
పరిపూర్ణపు జీవితమై నిలబడతా!..
సమాజానికి సహాయపడని
సాహిత్యం ఎందుకు
మనిషికి మనుగడచూపని పదాల
పరుగెందుకు
ఇది ఎడతెగని వెతుకులాటనే
సమాజం ఓ లోకం
అతివిశాలమైన మహా గొప్పనగరం
ఇదో మహా అద్భుత పద్మవ్యూహం
కలలు కనాలన్నా కవితలు
రాయాలన్నా
ఈ సమాజాన్ని దృష్టిలో పెట్టుకోవాలి
ఉద్వేగం ఉప్పొంగినప్పుడుఉద్రేకం
ఉరకలేసినప్పుడు
నిండైన నిట్టూర్పులతో సమాజంపైకి
నెట్టేస్తాం
సమాజం ఓ మహా ప్రస్థానం...
సమస్తాన్ని తనలో దాచుకుంటుంది
అన్ని పార్శ్వాలూ తనలోనే
సర్వహృదయ సమాలోచనం
ఇదో కొత్తలోకం మహా వింతలోకం
క్రాంతి లోకం ఓ శాంతిలోకం
సమస్తానికి మూలాధారం...
సమస్త సమాజంలోనే కనబ
డుతుంది!!...

అంబటి నారాయణ
నిర్మల్
9849326801

భద్రాచలం ఆలయ అభివృద్ధికి
రూ.351 కోట్లు: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- 2027 గోదావరి పుష్కరాల నాటికి పనులన్నీ పూర్తి చేస్తాం
- ఆలయ పునరాభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి: అధికారులకు ఆదేశం

భద్రాచలం, వెలుతురు, సెప్టెంబర్ 23:
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం రూ.351 కోట్లను కేటాయించి పనులు ప్రారంభించిందని ప్రభుత్వం తెలిపింది. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా పనులను సకాలంలో పూర్తి చేస్తామని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంత రం అర్చకులు వేదాశీర్వచనం అందించారు. అనంత రం దమ్మక్క అన్నదాన సత్రం నుంచి మెట్లదారిలో దేవస్థానం పరిసరాలను పరిశీలించారు. ఆలయ పునరాభివృద్ధి పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాల యంలో వివిధ శాఖల ఉన్న తాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనుల్లో ఎలాం టి జాప్యం జరగకుండా అధికారులు, కాంట్రా క్టర్లు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

బీఆర్ఎస్ హయాంలో హామీలే తప్ప పనులు జరగలేదు

భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు హామీలు ఇచ్చారని, అయితే ఆచరణలో మాత్రం తగిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఓట్ల కోసం దేవుడి పేరును కూడా రాజకీయంగా ఉపయోగించుకుని ప్రజలను మోసం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భద్రాచలం అభివృద్ధికి రూ.351 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా సుమారు రూ.275 కోట్ల మేర నిధులు మంజూరు చేసి వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు వెల్లడించారు. పనుల పురోగతిని అధికారులు నిరం తరం పర్యవేక్షిస్తు న్నారని మంత్రి తెలిపారు.శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆశీస్సులతో 2027 గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం వచ్చే భక్తులకు అవస రమైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు పూర్తిస్థా యిలో అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మె ల్యేలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, స్థపతి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ ఈవో, వేద పండితులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగరంలో భారీ వర్షం.. రోడ్లన్నీ జలమయం.. స్తంభించిన ట్రాఫిక్

- చేతులెత్తేసిన జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు
- పొంగిపొర్లిన నాలాలు.. ముందస్తు చర్యల్లో విఫలం
- ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహన దారులు

సిటీబ్యూరో, వెలుతురు, సెప్టెంబర్ 23:
నగరంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతం అవడంతో పెద్ద ఎత్తున ఉరుముతూ మంగళవారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. ఉదయం నుంచి భగభగ మండిన ఎండతో ఉక్కపోతకు నగరవాసులు ఊపిరిపీల్చుకున్నారు. ఒక్క రోజు కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా అసెంబ్లీ, సైఫాబాద్, లిబర్టీ, ట్యాంక్‌బండ్, ముషీరాబాద్, చిక్కడపల్లి, మలక్‌పేట్, పంజాగుట్ట, బంజారాహిల్స్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, బోరబండలో భారీ వర్షం కురిసింది. సాయంత్రం సమయం కావడంతో ఆఫీసుల నుంచి బయటకు వచ్చిన ఉద్యోగులు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవాల్సి వచ్చింది. ప్రపంచ పటాలు పరిశీలించండిబంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో మరో రెండు రోజులు నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నగరానికి వాయుగుండం ఎఫెక్ట్ ఉందని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది. ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు.రోడ్లపై నాలాలు పొంగిపొర్లడంతో

వాహనదారులు ఆ మార్గాల ను దాటడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూడళ్ల వద్ద, ట్రాఫిక్ ప్రాంతాల్లో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవాల్సి వచ్చింది. వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద రోడ్లు చెరువులను తలపించడంతో వాహనదారులు ఆ మార్గాలను దాటడానికి సాహసించలేకపోయారు.

జూరాలకు నీటి విడుదలకు కర్ణాటక సీఎం సానుకూల స్పందన

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:
కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో జరిగిన సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, జూరాల ప్రాజెక్టు వద్ద నీటి మట్టం, సాగునీటి కోసం ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించామని తెలిపారు. తెలంగాణ రైతుల పరిస్థితిని ముఖ్యమంత్రి సానుకూలంగా అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రతినిధుల విజ్ఞప్తిపై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వెంటనే ఆ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎన్. చలువరాయస్వామి, కర్ణాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. షాలిని రాజనీష్‌తో మాట్లాడి, తెలంగాణకు సహాయం చేయాలని, వీలైనంత త్వరగా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.కర్ణాటకలోనూ నీటి కొరత, ఇబ్బందులు ఉన్నప్పటికీ తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 10 రోజుల పాటు వారాబంధీ విధానంలో నీటిని విడుదల చేస్తామని కర్ణాటక సీఎం హామీ ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ డీకే శివకుమార్, నీటిపారుదల శాఖ మంత్రి చలువరాయస్వామి, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఎస్. బోస్ రాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీ (ఇరిగేషన్), సీఎం సలహాదారు, ఇతర అధికారులకు తెలంగాణ ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 20న తెలంగాణ సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ డీకే శివకుమార్‌కు లేఖ రాశారని తెలిపారు. అనంతరం కర్ణాటక ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు జరుపుతూ జూరాలకు నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.జూరాలతో పాటు భీమా, నెట్టెంపాడు, కోయిలాసాగర్

ప్రాజెక్టుల ఆయకట్టు పరిధిలోని రైతులు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతుల సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, సాగునీటి శాఖ అధికారులతో రేపు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిలాసాగర్ ప్రాజెక్టుల నుంచి సాగు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు రైతుల ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ ఆయకట్టు రైతులకు ఇబ్బందులు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

జూరాలకు నీటి విడుదలకు
కర్ణాటక సీఎం సానుకూల స్పందన

- నేడే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:
జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల, దక్షిణ తెలంగాణలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో నిన్న సాయంత్రం, ఇవాళ ఉదయం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసి పరిస్థితులను వివరించామని తెలంగాణ మంత్రులు తెలిపారు.కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో జరిగిన సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, జూరాల ప్రాజెక్టు వద్ద నీటి మట్టం, సాగునీటి కోసం ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించామని తెలిపారు. తెలంగాణ రైతుల పరిస్థితిని ముఖ్యమంత్రి సానుకూలంగా అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రతినిధుల విజ్ఞప్తిపై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వెంటనే ఆ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎన్. చలువరాయస్వామి, కర్ణాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. షాలిని రాజనీష్‌తో మాట్లాడి, తెలంగాణకు సహాయం చేయాలని, వీలైనంత త్వరగా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.కర్ణాటకలోనూ నీటి కొరత, ఇబ్బందులు ఉన్నప్పటికీ తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 10 రోజుల పాటు వారాబంధీ విధానంలో నీటిని విడుదల చేస్తామని కర్ణాటక సీఎం హామీ ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ డీకే శివకుమార్, నీటిపారుదల శాఖ మంత్రి చలువరాయస్వామి, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఎస్. బోస్ రాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీ (ఇరిగేషన్), సీఎం సలహాదారు, ఇతర అధికారులకు తెలంగాణ ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 20న తెలంగాణ సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ డీకే శివకుమార్‌కు లేఖ రాశారని తెలిపారు. అనంతరం కర్ణాటక ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు జరుపుతూ జూరాలకు నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

జూరాలతో పాటు భీమా, నెట్టెంపాడు, కోయిలాసాగర్ ప్రాజెక్టుల ఆయకట్టు పరిధిలోని రైతులు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతుల సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, సాగునీటి శాఖ అధికారులతో రేపు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిలాసాగర్ ప్రాజెక్టుల నుంచి సాగు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు.రైతుల ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ ఆయకట్టు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.శారు.

వీధి దీపాల సమస్యపై ఖైతలాపూర్‌లో బీజేపీ నిరసన

- ప్రజల భద్రత దృష్ట్యా సమస్యను వెంటనే పరిష్కరించాలి: వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి సెప్టెంబర్ 23 వెలుతురు:

ఖైతలాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వీధి దీపాలు సక్రమంగా పనిచేయడం లేదని, దీంతో రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ బీజేపీ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ బీజేపీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అనేక కాలనీల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాల సమయంలో తగినంత వెలుతురు లేకపోవడం వల్ల భక్తులు, స్థానికులకు అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. చీకటి కారణంగా ఆకతాయిలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు అవకాశం ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాత్రివేళ విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే మహిళలు భద్రతపై ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. వీధి దీపాల సమస్యపై ప్రజలు ఇప్పటికే పలుమార్లు ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని, అందుకే నిరసన

చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రజల భద్రతకు సంబంధించిన వీధి దీపాల సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, పనిచేయని దీపాలకు మరమ్మతులు చేపట్టి అవసరమైన ప్రాంతాల్లో కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. నిరసనకు స్పందించిన సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో పాటు వీధి దీపాల మరమ్మతులు, అవసరమైన ఇతర పనులను ప్రారంభించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైతలాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు ఐలయ్య యాదవ్, కోడిచెర్ల వినోద్, శేఖర్ గుప్తా, పందుగ రేణుక, జీవన్, ఈ. సాయి ప్రసాద్, శ్రీనివాస్ చారి, శివా చారి, వంశీ నేత, నాని, సితారం, అనిత, కృష్ణ, కిరణ్, మనోజ్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులే విశ్వరూపమని చాటిన వినాయకుడు..

- గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్

కూకట్ పల్లి సెప్టెంబర్ 23 వెలుతురు:

తల్లిదండ్రులే దైవస్వరూపమని, వారి పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వినాయకుడు తన కథ ద్వారా తెలియజేశాడని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. నవయువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూసాపేట్‌లో ఏర్పాటు చేసిన మహాగణపతి మండపాన్ని బి-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆహ్వానం మేరకు బుధవారం ఆయన సందర్శించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి అవరోధాలు లేకుండా విజయవంతంగా కొనసాగాలని, ప్రజల జీవితాల్లోని అన్ని విఘ్నాలను గణపయ్య తొలగించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆది దేవుడు శ్రీ గణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు నగరవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో కొనసాగుతున్న నేపథ్యంలో ఉత్సవ కమిటీ సభ్యులకు, భక్తులకు

శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేలా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ-బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొండకింద పుష్పారెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు యాదగిరి, గోపిశెట్టి రాఘవేందర్, ఏ, బి-బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రమాదేవి, సంధ్య, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, సీనియర్ నాయకులు, నవయువక యూత్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎలిమినేడు గ్రామంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన ఇబ్రహీంపట్నం ఏసిపి

- భక్తిశ్రద్ధల ఆధ్యాత్మిక చింతనతో ఏసిపి కెవిపి రాజు
- ఇబ్రహీంపట్నం సీఐ మద్ది మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ జితేందర్ రెడ్డి, ప్రముఖ సంఘసేవకులు బజారు బిక్షపతి

ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 23:

ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో శంబాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి ఇబ్రహీంపట్నం ఏసీపీ కెవిపి రాజు సిఐ మద్ది మహేందర్ రెడ్డి ట్రాఫిక్ సి ఐ జితేందర్ రెడ్డిలు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఏసీపి రాజు మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ సుఖశాంతు లతో ఉండాలివర్షాలు బాగా కురిసిపంటలు బాగా పండాలని ఆయన కోరారు,అదేవిధంగా డ్రగ్స్ మత్తుకు దూరంగా ఉండాలని మంచి భవిష్యత్తును జీవితాలను నాశనం చేసుకోవద్దని యువ తకు సూచించారు.ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ యూత్ యువ త అంద రూ కూడా సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆన్లైన్ గేమ్ కు దూరంగా ఉం దాలని ఆయన సూచించారు.మంచి భవిష్యత్తు ఎంచుకోవాలని కోరారు ట్రాఫిక్ సిఐ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ ధరించాలి త్రిబుల్

రైడింగ్ చేయరాదు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా ప్రయాణం చేసి మీప్రాణాలను రక్షించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యూత్ స భ్యులు బజారు బిక్షపతి మహేందర్ సాయి శ్రీనివాస్ శ్రీకాంత్ ఏ మహేష్ గ్రామస్తులు యూత్ స భ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన పెద్దమ్మ తల్లి రైతు పరస్పర సహాయక సహకార పరపతి సంఘం సభ్యులు

మంచాల వెలుతురు సెప్టెంబర్ 23:

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దమ్మ తల్లి రైతు పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ సభ్యులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి గారిని ఇబ్రహీం పట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొం గర విష్ణు వర్ధన్ రెడ్డి మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి తో క లిసి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సంఘం ఏర్పాటు రైతులకు అందించనున్న సేవలు సంఘం భవిష్యత్ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే గారితో చర్చించారు రైతులకుపరస్పర సహకారం పొదుపు మరియు పరపతి సౌకర్యాలు అందించడం ద్వారా వారికి ఆర్థికంగాతోడ్పా టు అందించేందుకు సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి గారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు ఈసందర్భంగా సం ఘం అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యేగారు తెలిపారు ఈకార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సుంకరి పాండరీనాథ్ గౌడ్ గుడిమల్ల

చంద్రయ్య ముదిరాజ్ చిందం ఐ లయ్య మరియు సంఘం అధ్యక్షులు పిడుగు నర్సింహా ముదిరాజ్ ప్రధానకార్యదర్శి దాసరమో ని రమేష్ ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ ముదిరాజ్ నూకం వెంకటేష్ ము దిరాజ్ దాసరమోని నాగేష్ ముదిరాజ్ కావలి రమేష్ ముదిరాజ్ జిలమోని శ్రీనివాస్ ముదిరాజ్ బుట్టి జంగయ్య ముదిరాజ్ తలారి కృష్ణ ముదిరాజ్ తలారిసతీష్ ముదిరాజ్ కావలి వెంకటేష్ ముదిరాజ్ బుస్సు రాజు ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా ఉత్తమ మండల విద్యాధికారిగా ఎంపికైన మంచాల మండలం విద్యాధికారి

- మండలం విద్యాధికారి రాందాసు గారిని ఘనంగా సన్మానించిన మంచాల మండలం టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు

మంచాల వెలుతురు సెప్టెంబర్ 23:

మంచాల మండలం ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న రాందాసు రంగారెడ్డి జిల్లాఉత్తమ మండల విద్యాధికారిగా ఎంపికైన సందర్భంగా మంచాల మం డలం టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘంఆధ్వర్యంలో మంచాల మండల విద్యావనరుల కేంద్రంలో ఘనంగా సన్మానం చేశారు ఈసందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లాకోశాధికారి డాక్టర్ జగన్నాథ్ మాట్లాడుతూ.జిల్లా ఉత్తమ మండల విద్యాధికారి అవార్డు గ్రహీత రాందాస్ సార్ భవి ష్యత్ తరాలను తీర్చిదిద్దే మహత్తర బాధ్యతను మరియు పాఠశాలల అభివృద్ధికి అంకితభావం తో నిరంతరం తనవిధులను నిర్వహిస్తున్నారన్నారు మంచాల మండలంలో విద్యాప్రమాణాలఅ భ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారు మంచాల మండల విద్యాధికారిగా తన బాధ్యతలనుస మర్థవంతంగా నిర్వహిస్తూ విద్యారంగానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకుజి ల్లా ఉత్తమ మండల విద్యాధికారి అవార్డు లభించడం రాందాస్ సార్ అకుంఠిత కృషికి దక్కిన గౌరవంగా అయన అభివర్ణించారు రామ్ దాస్ సార్ మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టి న నుండి రంగారెడ్డి జిల్లాలో మంచాల మండలం పదవతరగతి పరీక్ష ఫలితాల్లో అగ్రగామిగా ని లిచిందని అన్నారు రాందాస్ సార్ గారు మండలంలోని పాఠశాలల యొక్క

నిరంతర పర్యవేక్షణ మరియు మంచాల మండలంలో డ్రాపౌట్స్ ని తగ్గించడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్ మండల ప్రధాన కార్యదర్శి తుల్జారామ్ ఉపాధ్యక్షుడు మండల యాదయ్య జిల్లా కౌన్సిలర్లు మోతిలాల్ వెంకట నరసయ్య సిఆర్.పి జగదీష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగాపూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- పేద ప్రజలకు అండగా ఉండటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం రంగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారంటోత్ కోటి రాథోడ్

మంచాల వెలుతురు సెప్టెంబర్ 23:

మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయిం చుకున్న పేదప్రజలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ మంచాల మం డలం అధ్యక్షుడు ఎడ్మనరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంరిలీఫ్ చెక్కులను రంగాపూర్ కాంగ్రెస్ పా ర్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కారంటోత్ కోటి రాథోడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రంగాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు పుంద్రెడ్డి శోభ కు 37500 అరగంట గిరిప్రసాద్ కు 60000 వల్లువోజ్ రంజిత్ కుమార్ కు 60000 ఓరుగంటి సునీత.కు 20000 గారికి చెక్కులు వారి నివాసాలకు వెళ్లి అందజేశారు ఈ సందర్భంగా కోటి రాథోడ్ మాట్లాడుతూ పేద ప్రజలకోసం సీఎం రిలీఫ్ ఫండ్ పథకం వరం లాంటిది అనిఅన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలకు ఎల్లప్పు డూ అండగాఉంటుంది అని అన్నారు ప్రజాపాలన లక్ష్యంగా పాలన కొనసాగిస్తుంది అని అన్నా రు ఇబ్రహీంపట్నం.ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో రంగాపూర్ గ్రామంలో అర్హులై న వారందరికీ సంక్షేమ పథకాలు అమలయేలా కృషిచేస్తాను అనిఅన్నారు ఈకార్యక్రమంలోకాం గ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు1వ వార్డు సభ్యుడు ఇటికాల దివ్య నాయకులు గోవర్ధన్ రెడ్డి అరగంటిరాములు పెండ్యాల మసూదన్ బాబులు సురేందర్ గౌడ్ కుమార యాదగిరి రెడ్డ యూ త్ కాంగ్రెస్ నాయకులు కమలాకర్ అనిల్ అరుణ్ ప్రవీణ్ శరత్ భరత్ కాళ్ల భరత్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పాల్గొన్న సర్పంచ్ లక్ష్మీనర్సింహ

శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 23 :

మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఈరోజు అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను సర్పంచ్ లక్ష్మీనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హునికి చేరాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామ పాలన సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కె. గోవర్ధన్ రెడ్డి, స్థానిక నేతలు బి. వెంకట్ రెడ్డి, ఎ. నరేందర్ రెడ్డి, అనిత రమేష్, శ్వేత వినోద్, వై. మాధవు, సునీత శ్రీనివాస్, కె. రమాదేవి, కె. తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) శ్రీనివాస్, జీపీఓ మేడం ప్రత్యేక పర్యవేక్షణ చేయగా, నాయకులు కె. జంగారెడ్డి తదితరులు పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. నూతన రేషన్ కార్డులు

అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

వినాయక మండపాల్లో మాజీ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పూజలు

కూకట్ పల్లి సెప్టెంబర్ 23 వెలుతురు:

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను మాజీ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు సందర్శించారు. దీనబంధు కాలనీ, మల్లికార్జున్ వెల్ఫేర్ అసోసియేషన్, వెంకటేశ్వర నగర్ 33వ బ్లాక్, 35వ బ్లాక్‌లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించిన ఆమె గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని, విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయా మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్న ఉత్సవ కమిటీ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆస్తి కోసం తండ్రిపై హత్యాయత్నం

కన్నకొడుకు అరెస్ట్

శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 23 :

ఆస్తిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలంటూ కన్నతండ్రిపైనే గ్రానైట్ రాయితో దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు అమ్రోధి శ్రీనివాస్ (35)ను శంకర్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. లక్ష్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాములు (65)కు 5 ఎకరాల పూర్వీకుల భూమి ఉంది. దీనిని తన పేరుపై రాయాలంటూ కొడుకు శ్రీనివాస్ గత మూడేళ్లుగా తల్లిదండ్రులను వేధిస్తున్నాడు. నిందితుడి చెడు అలవాట్ల వల్ల ఆస్తి ఇవ్వకపోవడంతో, ఆగ్రహంతో తండ్రిపై గ్రానైట్ రాయితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రాములు తలకు ఆసుపత్రిలో 13 కుట్లు పడ్డాయి. బాధితుల ఫిర్యాదుతో ఎస్ఐ సురేష్ నిందితుడిని అరెస్ట్ చేయగా, కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

తల్లిదండ్రులను వేధిస్తే కఠిన చర్యలు: సీ ఐ రుద్వీర్ కుమార్

ఈ ఘటనపై శంకర్‌పల్లి సీఐ జి. రుద్వీర్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల రక్షణకు చట్టాలు కఠినంగా ఉన్నాయన్నారు. పేరెంటల్ సపోర్ట్ యాక్ట్, 2026 ప్రకారం తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల జీతం నుంచి 15% లేదా రూ.10,000 వరకు కట్ చేసి తల్లిదండ్రులకు ఇచ్చే అధికారముందని తెలిపారు. అలాగే 2007 సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం వృద్ధులను వేధిస్తే 3 నెలల జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. బాధితులు ఎవరైనా ఉంటే భయం లేకుండా పోలీసులను గానీ, జిల్లా కలెక్టర్ లేదా మెయింటెనెన్స్

ట్రిబ్యునల్‌ను గానీ సంప్రదించాలని సూచించారు.

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- పెద్ద కందుకూరులో మాజీ సర్పంచ్ భీమగాని రాములు గౌడ్, మాధవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 23 వెలుతురు:

ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో మాజీ సర్పంచ్ భీమగాని రాములు గౌడ్, మాధవి ల ఆధ్వర్యంలో వారి కుమార్తె దివంగత భీమ గాని తేజస్విని జ్ఞాపకార్థం భీమగాని తేజస్విని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై క్యాంపును ప్రారంభించి మాట్లాడారు. భీమగాని రాములు గౌడ్ వారి సతీమణి మాధవి సర్పంచ్ గా గ్రామానికి ఎన్నో విశేషమైన సేవలు అందించారని అన్నారు. వారు పదవిలో ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అద్భుతమైన సేవలను అందిస్తున్నారని అన్నారు. వారు నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భీమగాని రాములు గౌడ్ మాట్లాడుతూ తన కూతురు భీమగాని తేజస్విని జ్ఞాపకార్థం నిరంతరం పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్నానని అన్నారు. తమకు పదవి ఉన్నా లేకున్నా పదవితో సంబంధం లేకుండా ప్రజలకు నిరంతరం సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని అన్నారు. తమ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 200 కు పైగా వైద్య శిబిరాలు నిర్వహించామని ఇకముందు కూడా నిరంతరం భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం బడి బోనం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఘనత తమకే దక్కుతుందని అన్నారు.

ప్రతిభ గల అనేకమంది విద్యార్థులకు అండదండగా ఉంటూ వారి ఉన్న త విద్యకు సహకారం అందించామని అన్నారు. పేద ప్రజలకు ఎంతో విలువైన వైద్య సేవలను గ్రామానికి తీసుకొని వచ్చి వారికి వైద్య శిబిరాల ద్వారా ఉచితంగా విలువైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ సంద ర్భంగా వైద్య శిబిరానికి భారీ ఎత్తున హాజరైన ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని మేడ్చల్ కు చెందిన మెడిసిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్లు సిబ్బంది పేదలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. మరిన్ని వైద్య సేవలు చికిత్సలు అవసరమైన వారికి హైదరాబాద్ కు తీసుకువెళ్లి వైద్య సేవలు అందిస్తామని నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కాల్లె స్వామి, వార్డు సభ్యులు జాగిల్లాపురం వనజ వెంకటేష్, కాళ్ళే స్రవంతి రాజు , మాజీ వార్డు సభ్యులు నమిలే నగేష్, సిఐటియు నేత జమ్ము రాజశేఖర్ తదితరులతో పాటు వైద్య శిబిరానికి ప్రత్యేక అతిథులుగా యాదగిరిగుట్ట వంగపల్లి పిఎసిఎస్ చైర్మన్లు చీర శ్రీశైలం, నెమ్మాని సుబ్రహ్మణ్యం , కానుగు బాలరాజు గౌడ్, ఎరుకల హేమేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన నాయకుడికి ప్రభుత్వ విప్ బీర్ల పరామర్శ

యాదగిరిగుట్ట సెప్టెంబర్ 23 వెలుతురు :

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు వట్టిపల్లి భరత్ గౌడ్ ఇటీవల వంగపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను పెద్దకందుకూరులోని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన తీసుకున్న చికిత్స వివరాలు, యోగక్షేమాలు అడిగారు. అధైర్యపడ వద్దని అని విధాలుగా తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు . మరింత మెరుగైన వైద్య చికిత్స కోసం మంచి ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. వట్టిపల్లి భరత్ గౌడ్ తో , ఆయన కుటుంబ సభ్యులతో, స్థానిక కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ విప్ మాట్లాడారు. వంగపల్లి లో రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత భరత్ గౌడ్ హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని తిరిగి గ్రామానికి వచ్చారని , ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. తీవ్ర గాయాలు మానడానికి కొంత సమయం పడుతుందని వారు తెలిపారు. తిరిగి మళ్లీ హైదరాబాద్కు వెళ్లి మరికొంత చికిత్స చేయించుకోవాల్సి ఉంటుందని భరత్ గౌడ్ కుటుంబ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వివరించారు. ప్రభుత్వ విప్ వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాల్లే నరసింహులు, మాజీ సర్పంచ్ సీసా మనోహర్ గౌడ్, వంగపల్లి పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ గుజ్జ బలరాం తదితరులతో పాటు యాదగిరిగుట్ట వంగపల్లి పిఎసిఎస్ చైర్మన్లు చీర శ్రీశైలం, నెమ్మాని సుబ్రహ్మణ్యం , సీనియర్ నాయకులు కానుగు బాలరాజు గౌడ్, ఎరుకల హేమేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

జనసేన తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్‌గా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి సెప్టెంబర్ 23 వెలుతురు:

జనసేన పార్టీ తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్‌గా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర కార్యాలయం నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న జాయినింగ్ కమిటీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టి మొత్తం 10 మంది సభ్యులతో సవరించిన కమిటీని ఏర్పాటు చేసినట్లు పార్టీ రాష్ట్ర కార్యాలయం వెల్లడించింది. ఈ కమిటీకి కన్వీనర్‌గా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ వ్యవహరించనున్నారు. జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్న వివిధ వర్గాల నాయకులు, కార్యకర్తలతో సమ న్వయం చేస్తూ, పార్టీలో చేరికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలకపాత్ర పోషించనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పోటీ చేశారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ముఖ్యం గా

జాయినింగ్ కమిటీ వ్యవహారాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. జనసేనలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్న నాయకులు, కార్యకర్తలతో ఇప్పటికే ఆయన సమన్వయం చేస్తూ వస్తున్నా రు. తాజాగా జాయినింగ్ కమిటీ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడంతో తెలంగాణలో పార్టీ బలోపేతం, ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తల చేరికలపై ఆయన మరింతగా దృష్టి సారించనున్నారు.

ప్రతి రైతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- కదిరే లింగయ్య.

మునుగోడు,సెప్టెంబర్ 23 (వెలుతురు):

వ్యవసాయ భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సర్పంచ్ కదిరే లింగయ్య కోరారు. బుధవారం మండలంలోని చొల్లేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతుల కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఈఓ వెంకటేష్ రైతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కదిరే లింగయ్య మాట్లాడుతూ.. వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు ప్రభుత్వం అందించే ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. అనంతరం ఏఈఓ వెంకటేష్ మాట్లాడుతూ.. ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న

రైతులకు మాత్రమే పీఎం కిసాన్, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు తదితర ప్రభుత్వ పథకాలు నేరుగా అందుతాయని తెలిపారు. ఇంకా నమోదు చేసుకోని రైతులు భూమి పట్టాదారు పాస్ బుక్ జిరా క్స్,ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్‌కు లింక్ అయిన మొ బైల్ నెంబర్‌తో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని గానీ, మీసేవ కేంద్రాన్ని గానీ సంప్రదించి వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక రైతులు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

- అనంతరం ఆయనకు ప్రత్యేక వినతిని అందించి సమస్యలు వివరించిన స్థానిక న్యాయవాది కొన్నే వెంకటేష్

యాదగిరిగుట్ట సెప్టెంబర్ 23 వెలుతురు

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ అర్చకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక న్యాయవాది కొన్నె వెంకటేష్ మిర్యాలపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కొన్నే వెంకటేష్ చైర్మన్ కు వివరాలు తెలియజేస్తూ ఈ విధంగా తెలిపారు. ఈ ప్రాంతంలోని ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అన్ని రంగాల్లో మరింత సహకారం అందించాలని, వారి సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన చైర్మన్ ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు ఆయనకు

న్యాయవాది కొన్నే వెంకటేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

- స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలి...
- సంస్థ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి గంకటి శుక్లవర్ధన్ రెడ్డి...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు వికాస్ సంస్థ సహకారం అందిస్తుందని సంస్థ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి గంకటి శుక్లవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆసక్తి, స్వీయతపన ఉన్న మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ అందించి, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేలా సహకరిస్తామని చెప్పారు.న్యాల్కల్ మండలంలోని ముంగి, డప్పూర్ గ్రామాల్లో వికాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు టైలరింగ్ శిక్షణ బ్యాచ్‌లను శుక్లవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపల్లి భాస్కర్ రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కోల్ ఇండియా మైనింగ్ సహకారంతో న్యాల్కల్ మండలంలోని రెండు గ్రామాలను ఎంపిక చేసి మహిళలకు శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. 60 రోజులపాటు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వడంతో పాటు శిక్షణ పూర్తయిన అనంతరం కుట్టుమిషన్, కోర్సు సర్టిఫికెట్ అందించడం మహిళలకు ఎంతో ఉపయోగకరమన్నారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. న్యాల్కల్ మండలంలోని మరిన్ని గ్రామాల్లోనూ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని కోరగా, విడతల వారీగా

ఇతర గ్రామాల్లో కూడా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని శుక్లవర్ధన్ రెడ్డి తెలిపారు.అనంతరం శుక్లవర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శిక్షకులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం

- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేష్ పిలుపు.

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 23:

గండి మైసమ్మ చౌరస్తా నుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు నేడు ఏఐటీయూసీ సంఘంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర పాల్గొని వారికి సభ్యత్వాలు ఇచ్చి ఏఐటీయూసీలోకి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ కార్మికుల కోసం కార్మిక హక్కులు కాపాడడానికి 100 సంవత్సరాల క్రితమే ఆవిర్భవించి నేటికీ దేశంలో అతిపెద్ద గుర్తింపు సంఘం పనిచేస్తుందని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అన్ని ప్రాంతాలలో విస్తరించబడిన ఏకైక సంఘం ఏఐటీయూసీ అని కావున అందులో చేరి సభ్యత్వం తీసుకోవడం చాలా గర్వకారణం అని అన్నారు. ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వాటిని సాధించుకునేంతవరకు ఆటో డ్రైవర్లు ఐక్యంగా ఉద్యమించాలని దానికి సిపిఐ మరియు ఏఐటియుసి సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి జిల్లా నాయకులు నర్సింహులు సిపిఐ నాయకులు రాములు బాబు అతిథులుగా పాల్గొని ఆటో డ్రైవర్లకు ఏ కష్టం వచ్చినా స్పందిస్తామని వారి సమస్యల పరిష్కారం కోసం నిత్య అందుబాటులో ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక ఆటో డ్రైవర్లు ఖలీల్ అఖిల్ అహ్మద్ బాబర్ రాములు నరసింహ తదితరులతో పాటు పెద్ద ఎత్తున ఏఐటియుసిలో చేరడం జరిగింది.

కాంగ్రెస్ సర్కార్ పాలనలో

- చెరువుల వద్ద పోలీసులతో గస్తీ

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

జూరాల ప్రాజెక్ట్ వద్ద సాగునీటి కోసం రైతులు ఆందోళనకు దిగారని తెలిసిందే. పంటలు ఎండిపోతున్నాయని, కాలువలకు వెంటనే నీటిని రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు రైతులు పోలీసుల బందోబస్తును దాటుకొని మరీ కాలువలోకి దిగారు.సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నీటిని విడుదల చేయాలంటూ ఇప్పటికే రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ చెరువుల వద్ద పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటుచేసింది.రైతులు నీళ్లు వదలకుండా చెరువుల వద్ద గస్తీని ఏర్పాటుచేసింది. మహబూబాబాద్ జిల్లా బయ్యారం పెద్దచెరువు నుంచి తూముల ద్వారా రైతులు నీళ్లు పారించుకుంటారని కాపలాగా పోలీసులు గస్తీ కాస్తున్న ఫొటోలు కాంగ్రెస్ సర్కార్ రైతుల పట్ల ఎలాంటి అణచివేత ధోరణిని అవలంభిస్తుందో కండ్లకు కట్టినట్టు చూపిస్తున్నాయి.

వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వీరారెడ్డి నరేందర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి సెప్టెంబర్ 23:

జీడిమెట్ల 132 (286) డివిజన్, రాఘవేంద్ర కాలనీలోని హరిహర కళాక్షేత్రం అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో వీరారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సెక్రటరీ రాములు గౌడ్,వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించిన వీరారెడ్డి నరేందర్ రెడ్డి, వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఆకాశం నుంచి పూలవర్షం

భక్తిశ్రద్ధలతో గణనాథుడి వీడ్కోలు

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 23:

నవరాత్రులు భక్తులతో పూజలందుకున్న గణనాథుడికి దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో అగ్లీ బార్ జల్దీ ఆనా అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భౌరంపేట్ బొడ్రాయి వద్ద నిర్వహించిన గణనాథుడికి ఘన వీడ్కోలు కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ఘన వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సరుగారి ధర్మారెడ్డి స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, బౌరంపేట్ వాసులు పాల్గొన్నారు.

మే నెల జీతాల కోసం మున్సిపల్ కార్మికుల ఆందోళన

- చెక్కులు హోల్డ్‌లో పెట్టడంపై ఏఐటీయూసీ ఆగ్రహం...
- వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల మే నెల జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఏటీఓకు వినతిపత్రం సమర్పించారు. శానిటేషన్, వాటర్ సప్లై, ఎలక్ట్రిషన్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు మే నెల వేతనాలు ఇప్పటివరకు అందలేదని యూనియన్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కే. నర్సింలు మాట్లాడుతూ.. కార్మికుల మే నెల జీతాలకు సంబంధించిన చెక్కులను మున్సిపల్ కార్యాలయం నుంచి ఎస్టీఓ కార్యాలయానికి పంపినప్పటికీ, అవి ప్రభుత్వ స్థాయిలో హోల్డ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారని తెలిపారు.జీతాలు అందకపోవడంతో కార్మికులు ఇంటి అద్దెలు,

కిరాణా బకాయిలు, ఈఎంఐలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణలోని ఇతర మున్సిపాలిటీల్లో మే నెల జీతాలు చెల్లిస్తున్నప్పటికీ, జహీరాబాద్‌లో మాత్రమే ఎందుకు ఆలస్యం జరుగుతోందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.మే నెల జీతాల చెక్కులను వెంటనే హోల్డ్ నుంచి విడుదల చేసి కార్మికులకు వేతనాలు చెల్లించాలని, లేకుంటే సమస్య పరిష్కారం కోసం హైదరాబాద్ సెక్రటేరియట్‌ను ఆశ్రయిస్తామని నర్సింలు హెచ్చరించారు.

జర్నలిస్టుల రక్తదాన శిబిరం గ్రేట్..!

- వెల్డన్ యాదగిరి అంటూ అభినందించిన జిల్లా కలెక్టర్
- శాలువాతో సత్కారం
- ప్రశంసా పత్రం అందజేత

వెలుతురు ప్రతినిధి సంగారెడ్డి సెప్టెంబర్ 23:

వెల్ డన్ యాదగిరి.. గుడ్ జాబ్ అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందించారు. నేనే మీకు శాలువా కప్పాలి అంటూ శాలువాతో సత్కరించారు. రక్తదాన శిబిరానికి సంబంధించిన ప్రశంసా పత్రాన్ని యాదగిరి కి అందజేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (TUWJ- IJU) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదిన పురస్కరించుకొని మంగళవారం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొనాల్సి ఉన్నది. అత్యవసర పనుల వల్ల ఆయన పాల్గొనలేక పోయారు. దీంతో బుధవారం నాడు జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ను కలిశారు. నోట పుస్తకాలను అందించారు. రక్తదాన శిబిరం ద్వారా సమాజానికి సేవా నిరతి ని చాటి చెప్పడం గ్రేట్ అని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజాని కి మంచి మెసేజ్ వెళుతుందని అన్నారు. పుట్టినరోజునాడు కేక్ కటింగ్ తో వేడుకలు జరపకుండా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిత్యం సమాజంలోని వార్తలను వెలికి తీస్తున్న జర్నలిస్టుల ద్వారా ఇలాంటి కార్యక్రమాలు జరగడం మరింత శుభ సూచకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా TUWJ IJU సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ తమ యూనియన్ మొదటి నుంచి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించిందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కులను సాధించడానికి అనేక పోరాటాలు చేశామని వివరించారు. మున్ముందు

కూడా తమవంతుగా సామాజిక సేవలో పాల్గొంటామని ఈ సందర్భంగా యాదగిరి పేర్కొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) విజయలక్ష్మి కూడా ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాదగిరిని అభినందించారు. రక్తదానం ద్వారా ప్రమాదంలో ఉన్న వారికి మేలు కలుగుతుందన్నారు. సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదన్నారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ప్రభాకర్, చిన్నా మధ్యతరగతి పత్రికల సంఘం ఉపాధ్యక్షుడు నజీర్, కోశాధికారి లక్ష్మణ్, రథసారథి సీఈవో సంతోష్ గౌడ్, ఆంధ్రజ్యోతి శ్రీకాంత్, టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇర్షాన్, విజయ రాజు, మహేష్ ,శ్రీకాంత్, సాక్ష్యం శ్రీనివాస్, నవీన్,యాదగిరి పాల్గొన్నారు.

పెరటి తోటలతో పోషక భద్రత

- రక్తహీనత, పోషకాహార లోపం నివారణకు న్యూట్రి గార్డెన్లు ఉపయోగకరం...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

గ్రామీణ కుటుంబాల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించేందుకు పోషకాహార పెరటి తోటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎం. హేమలత తెలిపారు. జమలైతాండలో DDS–KVK ఆధ్వర్యంలో బుధవారం పోషకాహార పెరటి తోటల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ.. రోజువారీ ఆహారంలో వివిధ రకాల కూరగాయలు, పండ్లను చేర్చుకోవడం ద్వారా కుటుంబ సభ్యులకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం కోసం ఖరీదైన పదార్థాలపైనే ఆధారపడాల్సిన అవసరం లేదని, స్థానికంగా, కాలానుగుణంగా లభించే కూరగాయలు, పండ్లను వినియోగించాలని సూచించారు.ఇంటి పరిసరాల్లో పోషకాహార

తోటలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా తాజా కూరగాయలను ఇంటివద్దే పొందడంతో పాటు మార్కెట్‌లో కొనుగోళ్ల ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు. రసాయనాలు లేకుండా ఇంటివద్ద పండించిన తాజా కూరగాయలను వినియోగించడం ద్వారా ఆరోగ్యం, పోషక భద్రత మెరుగుపడుతుందని అవగాహన కల్పించారు.ఫార్మ్ మేనేజర్ బి. శ్రీకాంత్ పోషకాహార తోటల సాగు పద్ధతులు, సేంద్రియ విధానాలు, తోటల నిర్వహణపై లబ్ధిదారులకు సూచనలు చేశారు. అనంతరం కూరగాయలు సాగు చేసుకునేందుకు తగినంత స్థలం ఉన్న లబ్ధిదారులకు న్యూట్రి గార్డెన్ విత్తన కిట్లను పంపిణీ చేశారు.

ఎల్ఎండి కాలనీ శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు..

- పూజా కార్యక్రమానికి హాజరైన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 23:

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామ పరిధిలోని ఎల్ఎండి కాలనీలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకల

తో కాలనీ అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.నవరాత్రి వేడుకల్లో భాగంగా కాలనీలో సామూహిక కుంకుమార్చనలు, గణనాథునికి నిత్య పూజలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్న ప్రసాద వితరణలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు.ప్రతిరోజూ సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు యువతను, చిన్నారులను ఎంతగానో అలరించాయి .శివాజీ యూత్ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విఘ్నేశుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ, మహాత్మా నగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మేయర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో శివాజీ సేన యూత్ బాధ్యులు, బీజేవైఎం నాయకులు దుర్శేటి అజయ్, కుంట మల్ల ప్రేమ్ చాంద్, కూర శివారెడ్డి, అక్షయ్‌తో పాటు మహాత్మా నగర్ గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంగళహారతులు, కోలాటాలతో ఘనంగా గణేష్ నిమజ్జనం

- రాయలపూర్ లో శ్రీ దుర్గా భవాని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు

కొడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 23:

కొడిపల్లి మండలం రాయలపూర్ గ్రామంలో శ్రీ దుర్గా భవాని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నిమజ్జనాన్ని పురస్కరించుకుని మహిళలు మంగళహారతులు ఇచ్చారు. యువత, మహిళలు కోలాట ఆటపాటలతో సందడి చేస్తూ వినాయకుడికి వీడ్కోలు పలికారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో గణేష్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో

ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.శ్రీ దుర్గా భవాని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కేబుల్ వైర్ల చోరీ ముఠా గుట్టురట్టు.. 10 మంది అరెస్ట్

- 13 కేసులకు సంబంధం.. రూ.7.50 లక్షల విలువైన కేబుల్, అల్యూమినియం వైర్లు స్వాధీనం...
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ సైదా నాయక్....

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

సంగారెడ్డి జిల్లాలో విద్యుత్ వైర్లు, కేబుల్ సామగ్రి చోరీలకు పాల్పడుతున్న 10 మంది నిందితులను హద్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.7,50,767 విలువైన కేబుల్ వైర్లు, అల్యూమినియం వైర్లు, రూ.4 లక్షల విలువైన టాటా ఏస్ వాహనం, 10 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ బుధవారం వెల్లడించారు.

పంప్‌హౌస్‌లో చోరీతో దర్యాప్తు ప్రారంభం:

హద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముంగి పంప్‌హౌస్‌లో విద్యుత్ మోటార్లకు సంబంధించిన ఇంపెల్లర్, పంప్ షాఫ్ట్, వేర్ రింగ్స్, బుషెస్, కనెక్టింగ్ రాడ్స్ తదితర సామగ్రి చోరీకి గురైంది. దీనిపై క్రైమ్ నంబర్ 75/2026 కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 22న హద్నూర్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని గుర్తించి ఆపి తనిఖీ చేశారు. వాహనంలోని వ్యక్తులను విచారించగా చోరీలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

నిందితులకు 13 కేసుల్లో సంబంధం:

దర్యాప్తులో నిందితులకు సంగారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 13 చోరీ

కేసులతో సంబంధం ఉన్నట్లు గుర్తించినట్లు డీఎస్పీ తెలిపారు. హద్నూర్, జహీరాబాద్ రూరల్, మానూర్, ఝరాసంగం, కోహీర్, జోగిపేట, నారాయణఖేడ్, కల్హేర్, రాయికోడ్, జహీరాబాద్ టౌన్, కొండాపూర్ తదితర ప్రాంతాల్లో నమోదైన కేసులు ఇందులో ఉన్నట్లు వెల్లడించారు.నిందితుల నుంచి చోరీ సొత్తుతో పాటు వాహనం, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకు న్న పోలీసులు, అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రి మాండ్‌కు తరలించారు. కేసుకు సంబంధించి మ రింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

మండల ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలు

- ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ బాల్ రాజు

కొడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 23:

ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి బాల్ రాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు FLN (Foundational Literacy and Numeracy) పైన రెండు రోజుల ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని మొదటి రోజు 50 శాతం మంది ఉపాధ్యాయులు రెండవ రోజు మిగిలిన 50 శాతం మంది ఉపాధ్యాయులు హాజరవుతారని చెప్పారు. ఉపాధ్యాయులందరూ కూడా తప్పనిసరిగా హాజరై ఆర్పీలు చెప్పే టిప్స్ ను పాటించాలని తెలియజేశారు. SNA SPARSH గురించి గ్రాంట్స్ పైన సలబత్ పూర్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ శేషగిరిరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి స్కూల్ గ్రాంట్స్ ను SNA SPARSH

ద్వారానే తీయాలని వాటి గురించి వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్పీలుగా పి రమేష్, ఎన్. మహిపాల్, నవాజుద్దీన్ మల్లేశంతో పాటు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు లలితా దేవి, ఫహీం, సరోజ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఎసేందర్ రెడ్డి, ప్రభాకర్, మహేష్, రమేష్, ప్రకాష్, సీఆర్పీలు అంజయ్య, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పథకాలు కాదు..

ప్రతి విద్యార్థికి ఉచిత విద్య కావాలి

- నవంబర్ 16, 17న AISF సంగారెడ్డి జిల్లా మహాసభలు...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

ప్రభుత్వాలు ఉచిత పథకాలకే పరిమితం కాకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని CPI జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దిన్ డిమాండ్ చేశారు. జహీరాబాద్‌లో నిర్వహించిన AISF ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి, పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంతో పాటు విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని కోరారు.విద్యార్థుల హక్కుల కోసం AISF చేస్తున్న పోరాటాలను ఆయన అభినందించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని

చాలని పిలుపునిచ్చారు.నవంబర్ 16, 17 తేదీల్లో సంగారెడ్డిలో AISF జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో CPI జిల్లా సహాయ కార్యదర్శులు ఆనంద్, రెహమాన్, AISF జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి, నాయకులు అశోక్, ప్రశాంత్, అజమ్, నర్సింహులు, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల మేరకే పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక

- చేయూత పెన్షన్ దరఖాస్తులపై ఇంటింటా పరిశీలన...
- జహీరాబాద్ మండల ఎంపీఓ అనూష...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

చేయూత పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పారదర్శకంగా చేపడుతున్నట్లు జహీరాబాద్ మండల ఎంపీఓ అనూష తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో పెన్షన్ కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని చెప్పారు.బుధవారం శేఖాపూర్ గ్రామంలో చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 53 మంది దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి ఎంపీఓ అనూష, గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మితో కలిసి వివరాలను పరిశీలించారు. దరఖాస్తుదారుల అర్హతలు, అవసరమైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు.శేఖాపూర్‌లో వచ్చి న 53 దరఖాస్తుల్లో 40 మంది వితంతు

మహిళలు, 8 మంది దివ్యాంగులు, 4 మంది ఒంటరి మహిళలు, ఒకరు కల్లు గీత కార్మికుడు ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీఓ అనూష మాట్లాడుతూ.. ప్రభుత్వం సూచించిన అర్హతలు, నిబంధనలకు అనుగుణంగా ఉన్నవారినే చేయూత పెన్షన్‌కు అర్హులుగా గుర్తిస్తామని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, వివరాలతో కూడిన నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొహమ్మద్ చేష్మోద్దీన్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ పద్మమ్మ, వార్డు సభ్యులు మరియం సైఫ్, గౌటి శేఖర్ (చంటి) తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

డీజే శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలి

- ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని డీజే ను నిషేధించాలి
- సీఎం రేవంత్ రెడ్డి గారికి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

అధిక శబ్దంతో నిర్వహిస్తున్న డీజే కార్యక్రమాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిపై అధిక శబ్దం ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున డీజే శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు.వివాహాలు, ఊరేగింపులు, పండుగలు, ఇతర వేడుకల పేరుతో పరిమితులకు మించి డీజేలు, భారీ సౌండ్ సిస్టమ్స్ వినియోగించడం వల్ల ప్రజలకు నిద్రలేమి, ఆందోళన, వినికిడి సమస్యలు, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి తీవ్రమైన శబ్దం అదనపు ఆరోగ్య ప్రమాదాలను కలిగించవచ్చని పేర్కొన్నారు.డీజే శబ్దం వల్లే గుండెపోటుతో మరణాలు సంభవిస్తున్నాయని నిర్ధారణ లేకుండా చెప్పడం కాకుండా, అధిక శబ్ద కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలపై ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పించాలని

కోరారు.డీజే వినియోగంపై కఠిన నియంత్రణలు విధించాలని,నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో నిర్వహించే కార్యక్రమాలను అరికట్టాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని జాజుల లింగంగౌడ్ కోరారు.

కొడకండ్ల రెసిడెన్షియల్ మహిళా ఫ్యాకల్టీకి వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

- పరీక్షలు, సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయినా విధుల్లోకి తీసుకోరా?
- పాత పురుష ఫ్యాకల్టీనే కొనసాగించడంపై అభ్యంతరం
- సెక్రటరీ జీ. ఉషారాణికి తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ వినతి పత్రం అందజేశారు.

హైదరాబాద్ సెప్టెంబర్ 23 (వెలుతురు):

జనగామ జిల్లా కొడకండ్ల తెలంగాణ గురుకుల TREIS విద్యాలయంలో 9 మంది అవుట్ సోర్సింగ్ మహిళా ఫ్యాకల్టీ నియామక ప్రక్రియను తక్షణమే పూర్తి చేసి, ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని ట్రైస్ (TRIES) కార్యదర్శి ఉషారాణికి ఆయన లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. కొడకండ్ల గురుకుల విద్యాలయంలో తొమ్మిది మంది మహిళా ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ కోసం జనగామ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ద్వారా గత ఆగస్టు 17న పత్రికా ప్రకటన జారీ చేశారని తెలిపారు. సంబంధిత అధికారులు అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించి, ధ్రువపత్రాల పరిశీలన (సర్టిఫికెట్ వెరిఫికేషన్) కూడా పూర్తి చేశారని గుర్తుచేశారు. అయితే, ప్రభుత్వమే స్వయంగా పరీక్షలు నిర్వహించినప్పటికీ, ఎంపికైన

మహిళా అభ్యర్థులను విధుల్లోకి తీసుకోకుండా గతంలో పనిచేసిన పురుష ఫ్యాకల్టీనే యథావిధిగా కొనసాగించడం విడ్డూరంగా ఉందని ఆయన ఆక్షేపించారు. అర్హులైన మహిళా అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా తాత్సారం చేయడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు వెంటనే ఈ అంశంపై స్పందించి, ఎంపికైన మహిళా ఫ్యాకల్టీకి తక్షణమే పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

SIR-2026లో పారదర్శకతతో ఖచ్చితమైన పరిశీలన

- క్షేత్రస్థాయిలో ప్రక్రియను పరిశీలించిన CEO సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 23:

రంగారెడ్డి జిల్లాలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (SIR-2026) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి నాగోల్ వార్డు కార్యాలయం, కుర్షి కాలనీ, శాతవాహన నగర్ కమ్యూనిటీ హాల్‌లను సందర్శించి క్షేత్రస్థాయిలో SIR ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటర్ల వివరాల పరిశీలన, పాత ఓటర్ల జాబితాలతో మ్యాపింగ్, No Mapping, Anomalies వంటి కేటగిరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని CEO సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అదే సమయంలో అనర్హులు, డూప్లికేట్ ఎంట్రీలు, చిరునామా మార్పులు అంశాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణం గా పరిశీలించాలని తెలిపారు. క్షేత్రస్థా యిలో పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులో గా పూర్తి చేయా లని, ప్రతి దరఖాస్తు, అభ్యంత రం, నోటీసు, ఫైల్ డిస్పోజల్ వివరాలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో సంబం ధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి అభ్యం తరాలు, వివరణలను నిబంధనల ప్రకారం తీసుకోవాలని సూచించారు. ప్రతి BLO, క్షేత్ర స్థాయి సిబ్బంది తమ పరిధిలోని ఓటర్ల వివరా లను బాధ్యతాయుతంగా పరిశీలించాలని CEO తెలిపారు. డోర్-టు-డోర్ వెరిఫికేషన్, డాక్యుమెంట్ల

పరిశీలన, డేటా ఎంట్రీ, మ్యాపింగ్ ప్రక్రియల్లో ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. SIR ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక లేదా క్షేత్రస్థాయి సమస్య లను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, సంబంధిత అధికా రులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి దశను సమర్థవంతంగా పూర్తి చేయాలని CEO సూచించారు. నిర్దేశిత కాలపరిమితిలో ప్రక్రియ ను పూర్తి చేసేందుకు నిరం తర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎల్‌బీ నగర్ ERO/ZC వికాస్ మహాతో, సంబంధిత ఎన్నికల అధికారులు, BLOలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ [AILU] జాతీయ కౌన్సిల్ పిలుపు మేరకు న్యాయవాదుల సమస్యలపై దేశ వ్యాపతంగా అన్ని కోర్టులలో ధర్నా

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 23:

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ [AILU] కేంద్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం రోజున రంగారెడ్డి జిల్లా కోర్టులో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యాయవాద సంక్షేమ నిధి చట్టం 2001 ను సవరించి న్యాయవాదుల పదవి విరమణ మరియు మరణించిన న్యాయవాదులకు రూపాయలు 25 లక్షలు అందించాలని అలాగే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి న్యాయవాదులకు వైద్య సహాయంగా రూపాయలు 5 లక్షలు అందించాలని అలాగే జూనియర్ న్యాయవాదులకు ప్రాక్టీస్ ఐదు సంవత్సరాల వరకు రూపాయలు నెలకు 10,000- అందించాలని ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శివకుమార్ గౌడ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఏ.

వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్, గోకారం ప్రభాకర్ గౌడ్, బి.శ్రీదేవి, సంధ్యారాణి న్యాయవాది జగన్ ఈ ధర్నాలో పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ కు మందు దిండి..
కానీ 19 ఏళ్లుగా అందని వరం

- డాక్టర్ అవ్వా రు వేణు కుమార్
- మాటలు కాదు, రైతులకు నీళ్లు కావాలి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

నల్గొండ జిల్లా దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 19 ఏళ్లుగా పెండింగ్ లో ఉండటం పట్ల ఓబీసీ JAC చైర్మన్ డా. అవ్వారు వేణు కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.2007లో ఫ్లోరోసిస్ నివారణ, రైతులకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టుకు 2015లో రూ.6,190 కోట్లకు అనుమతి వచ్చింది. 30 టీఎంసీల నీటితో 3.41 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం రూ.3,187 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పినా రైతులకు నీళ్లు అందడం లేదు. ఇంకా 7,500 ఎకరాల భూసేకరణ పెండింగ్ లో ఉంది. చర్లగూడెం, వెంకేపల్లి గ్రామాల నిర్వాసితులకు పరిహారం, పునరావాసం పూర్తి కాలేదు.

ఈ ప్రాజెక్టు 6 జిల్లాల ప్రజలకు సంబంధించినది. మండలాల వారిగా లబ్ధిదారులు:

1. నల్లగొండ జిల్లా: మునుగోడు, నారాయణపూర్, మర్రిగూడ, చండూర్, గట్టుప్పల్, చింతపల్లి, దేవరకొండ, చందంపేట, గుండ్లపల్లి

2. యాదాద్రి-భువనగిరి జిల్లా: చౌటుప్పల్, నారాయణపూర్, మోత్కూర్, ఆత్మకూర్ (ఎం), గుండాల

3. రంగారెడ్డి జిల్లా: మర్రిగూడ, కందుకూర్, కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి

4. వికారాబాద్ జిల్లా: దోమ, బషీరాబాద్, పెద్దేముల్

5. నాగర్ కర్నూల్ జిల్లా: అచ్చంపేట, ఉప్పునుంతల, ఆమ్రాబాద్, పదర

6. మహబూబ్ నగర్ జిల్లా: బాలానగర్, జడ్చర్ల

ఈ ప్రాంతాలన్నీ కరువు, ఫ్లోరోసిస్ ప్రభావిత ప్రాంతాలు. ఇది కేవలం సాగునీరు కాదు, తాగునీరు, ప్రజారోగ్య సమస్య కూడా. అందుకే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, అన్ని పనులకు గడువు పెట్టి త్వరగా పూర్తి చేయాలి. మునుగోడు, దేవరకొండ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తాలి. లేకపోతే 6 జిల్లాల రైతులతో కలిసి ఆందోళన చేస్తామని తెలిపారు.

రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖపై ACLB సమీక్షా సమావేశం

- డా. స్వర్ణకుమారి, DMHO, రంగారెడ్డి జిల్లా.

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 23:

రంగారెడ్డి జిల్లా DM&HO కార్యాలయంలో ACLB డా. కిరణ్మయి మేడం గారు DMHO డా. స్వర్ణకుమారి గారితో కలిసి Dy.DMHO లు, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఉద్యోగులు సమయపాలన పాటించాలి. 24x7 ఆసుపత్రులలో సిబ్బంది రోస్టర్ డ్యూటీలు తప్పనిసరిగా నిర్వహించాలి. క్షేత్రస్థాయి పర్యవేక్షణ పటిష్టం చేయాలి. జూనియర్ డాక్టర్ల సందేహాలను తీర్చాలి.రంగారెడ్డి జిల్లాను అన్ని కార్యక్రమాలలో మొదటి

స్థానంలో నిలపాలని సూచించారు. విధుల్లో సహకరించని ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.NHM నుండి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ కింద 98 లక్షలు విడుదల చేశామని, మిగిలిన 2 లక్షలు కూడా త్వరలో క్లియర్ చేస్తామని తెలిపారు.

పంటలను కాపాడేందుకు పొరుగు రాష్ట్రాలతో సంప్రదింపులు

- ఎల్‌నినో ప్రభావంతో నీటిని పొదుపుగా వినియోగించాలి
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో మంతనాలు.. సానుకూల స్పందన
- వేసవిలో మంచినీటి ఎద్దడి రానివ్వం
- రూ.26.93 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

నేరేడుచర్ల, వెలుతురు సెప్టెంబర్ 23:

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులకు భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రకృతి కారణంగా ఏర్పడిన వర్షపాత లోటును కూడా ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరిస్తూ బీఆర్‌ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ఆయన తప్పుబట్టారు. రైతుల సమస్యలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం బాధ్యతాయుత ప్రతిపక్ష లక్షణం కాదన్నారు.బుధవారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో రూ.26.40 కోట్ల వ్యయంతో నిర్మించిన నేరేడుచర్ల–దూపాడు డబుల్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. అలాగే రూ.20 లక్షలతో నిర్మించిన జానల్‌దిన్నె గ్రామపంచాయతీ భవనం, రూ.33 లక్షలతో నిర్మించిన నేరేడుచర్ల గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. మొత్తం రూ.26.93 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేశారు.

నీటి ప్రతి చుక్కను కాపాడాలి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని ప్రభావితం చేసే శాస్త్రీయ పరిణామమని అన్నారు. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు సాధారణం కంటే వేడెక్కినప్పుడు వాతావరణ నమూనాల్లో మార్పులు చోటుచేసుకుంటాయని, దాని ప్రభావం భారత రుతుపవనాలపైనా పడుతుందని వివరించారు. ఈసారి కీలక దశల్లో వర్షపాతం గణనీయంగా తగ్గిందన్నారు.వర్షాలను ఎవరూ నియంత్రించలేరని, అయితే అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. జలాశయాల్లోని నీటిని సమర్థంగా వినియోగించి సాగు చేసిన పంటలను కాపాడడంతోపాటు రాబోయే వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

కర్ణాటక నుంచి నీటి కోసం ప్రయత్నాలు

జూరాల ఆయకట్టు కింద సాగు చేసిన పంటలను కాపాడేందుకు కర్ణాటక నుంచి నీటిని విడుదల చేయించే అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో చర్చలు జరిపినట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం తనకున్న వ్యక్తిగత స్నేహాన్ని వినియోగించా నన్నారు .తెలంగాణ విజ్ఞప్తిపై డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారని, నీటి లభ్యతను పరిశీలించి సహకరించేందుకు హామీ ఇచ్చారని తెలిపారు. రాజకీయాల కంటే ప్రజలు, పంటలే ముఖ్యమని, ప్రచారం కంటే ప్రజల సంక్షేమమే తమకు ప్రాధాన్యమని స్పష్టం చేశారు.ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటల ను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. అవసరమైన చోట నీటి విడుదల, ప్రత్యామ్నాయ నీటి వనరుల వినియోగం, జలా శయాల సమర్థ నిర్వహణపై నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు

సాగు చేసిన పంటలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వేఈ ప్రాంతంతో తనకు రాజకీయ సంబంధం మాత్రమే కాకుండా ప్రజలతో ఆత్మీయ అనుబం ధం ఉందన్నారు. ప్రజల ఆదరాభిమానాలతోనే తాను ఆరుసార్లు శాసనసభకు, ఒకసారి లోక్‌స భకు ఎన్నికయ్యానని, వారి రుణాన్ని అభివృద్ధి పనులతో తీర్చుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, మేడారం సర్పంచ్ సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

శుక్రవారం హైకోర్టుకు సెలవు.. వైన్స్‌లు బంద్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

గణేశ్ (Ganesh) నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు వచ్చాయి. వినాయక చవితి నుంచి మూడో రోజు, ఐదో రోజు, ఏడో రోజు, తొమ్మిదో రోజు చాలా విగ్రహాలను నిమజ్జనం చేశారు. అయితే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణేశ్ మహా నిమజ్జనోత్సవం (అనంత చతుర్దశి) ఈ నెల 25 శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా హైకోర్టుకు సెలవు ఉంటుందని హైకోర్టు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టుకు వచ్చేవారు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ సెలవుకు బదులుగా డిసెంబర్ 5 శనివారం కోర్టుకు వర్కింగ్ డే ఉంటుందని వెల్లడించారు.

వైన్స్‌లు బంద్

సైబరాబాద్ (Cyberabad) పరిధిలో నిమజ్జనోత్సవం రోజు 24 గంటలు మద్యం అమ్మకాలను బంద్ చేయనున్నారు. సెప్టెంబర్ 25న ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 26

ఉదయం 6 గంటల వరకు మద్యం అమ్మకాలపై నిషేధం విధించారు. వైన్ షాపులు, కల్లు కాంపౌండ్లు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లను 24 గంటల పాటు మూసివేయనున్నారు. నగరంలోని స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లకు మాత్రం ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం–1968లోని సెక్షన్ 20 కింద ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ అధికారులు హెచ్చరించారు. రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో గణేశ్ నిమజ్జనం ప్రారంభమయ్యే సెప్టెంబర్ 23 బుధవారం ఉదయం 6 గంటల నుంచి గురువారం ఉదయం 6 గంటల వరకు వైన్ (Wine) షాపులు బంద్ చేయనున్నారు.

ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలి

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 23:

ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, యోగా మరియు సంప్రదాయ వైద్య విధానాలను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని చౌటుప్పల్ పురపాలిక చైర్ పర్సన్ మోగుదాల పావని కోరారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంగణంలో 11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రాచీన కాలం నుంచి ఆయుర్వేదం, యునాని, సిద్ధ, ప్రకృతి, హోమియో వైద్యం ప్రజలకు అందించడం గొప్ప విషయం అన్నారు. నమ్మకమైన ఆరోగ్యాన్ని అందించే ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఆమె చేతుల మీదుగా ఔషధాలను పంపిణీ చేశారు. యునాని వైద్యాధి

కారి డాక్టర్ రోజ్‌మేరీ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఫార్మసిస్ట్ డి. సరిత, యోగా ఇన్‌స్ట్రక్టర్లు వి. ఝాన్సీ, పి. సాత్విక్, ప్రకృతి వైద్య నిపుణురాలు అశ్విన్ లు ప్రజలకు ఆహారంతో ఆరోగ్యం, యోగా, ప్రకృతి వైద్యం, ఆయుష్ వైద్య విధానాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు ఇచ్చారు. పురపాలిక కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్ పర్యవేక్షణలో పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు

ఈ శిబిరంలో నిర్వహించారు. పురపాలిక కౌన్సిలర్లు బద్రిగాలయ్య, పాక చిరంజీవి, ఉదయ యాదయ్య, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ రూ.150 కోట్లు విడుదల చేయాలి: ఎమ్మెల్యే

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

జిల్లాకు మంజూరైన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి విషయంలో గత ప్రభుత్వ హయాంలోనే పనులు ముందుకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ, కనీసం అవసరమైన పూర్తిస్థాయి వైద్యులను కూడా నియమించని పరిస్థితి ఉందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. రిమ్స్ ఆదిలాబాద్ నిర్వహణకు రూ.150 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ వారంలోనే పూర్తి స్థాయి ఎస్టిమేట్లు సిద్ధం చేసి, అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల జరిగిన విషాద ఘటనలో ఇప్పటికే ప్రాణాలు కోల్పోయిన వారికి పరిహారం ప్రకటించి, మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక వైద్యుల బృందాన్ని వెంటనే ఆదిలాబాద్కు

పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవసరమైతే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యుల సేవలను కూడా సమన్వయం చేసుకుని బాధితులకు అత్యుత్తమ వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా 24 గంటలు పనిచేసే ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నాయకులు హనుమాన్లు, గంటా జీవన్, పోసాను కార్తీక్, నరేష్, ఆత్రం సాయి సతీష్ యాదవ్ రాము, దత్తు విలాస్ పాల్గొన్నారు.

సద్దుల చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

- **పటిష్ట భద్రతా ఏర్పాట్లు.. నిరంతర పర్యవేక్షణ**
- **సీసీటీవీ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిఘా: ఎస్పీ నరసింహ**

సూర్యాపేట, వెలుతురు సెప్టెంబర్ 23:

గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు (మినీ ట్యాంక్‌బండ్) వద్ద కొనసాగుతున్న గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రక్రియను జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ పరిశీలించారు. సంబంధిత అధికారులతో కలిసి నిమజ్జన ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లను, పోలీసు బందోబస్తును సమీక్షించారు.నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను ఎస్పీ పరిశీలించారు. అలాగే మూడు క్రేన్ల వద్ద కొనసాగుతున్న నిమజ్జన ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులను ఆదేశించారు.సీసీటీవీ కెమెరాల ద్వారా నిమజ్జన ప్రాంతంలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

భక్తులు సహకరించాలి

అనంతరం నిమజ్జన ప్రాంగణంలోని సభా వేదిక నుంచి ఎస్పీ నరసింహ భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించిన విధంగానే నిమజ్జన కార్యక్రమాన్ని కూడా అందరి సహకారంతో శాంతియుతంగా పూర్తి చేసుకోవాలని కోరారు. పిల్లలు, మహిళలు, వృద్ధులు నీటిలోకి దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం వచ్చే ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు, ఇతర శాఖల అధికారులకు సహకరించాలని కోరారు. నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్‌రెడ్డి, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దాస్యం వినయ్ భాస్కర్‌పై దాడి ఆందోళన కలిగించే విషయం

- **ఎన్నారై బీఆర్ఎస్ యూకే కార్యదర్శి మాదిరెడ్డి నవీన్ రెడ్డి**

లండన్, సెప్టెంబర్ 23 :

వరంగల్‌లో మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాస్యం వినయ్ భాస్కర్ పై జరిగిన పోలీసుల దాడిని, అక్రమ కేసులను, అలాగే ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకుల, కార్యకర్తలపై కేసులు నమోదు చేయడాన్ని ఎన్నారై బీఆర్ఎస్ యూకే కార్యదర్శి మాదిరెడ్డి నవీన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఇటీవల వరంగల్‌లోని MGM ఆసుపత్రిలో రోగులను పరామర్శించేందుకు వెళ్లిన దాస్యం వినయ్ భాస్కర్‌ను, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకోవడం, అనంతరం వారిపై దాడి చేయడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఆయన అన్నారు.పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా, చట్టం ప్రకారం నిష్పక్షపాతంగా పనిచేయాలి' అని మాదిరెడ్డి నవీన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై వరుసగా కేసులు నమోదు చేయడంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనలో వినయ్ భాస్కర్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులకు గాయాలయ్యాయని.. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. 'ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ఆసుపత్రికి వెళ్లిన మాజీ ప్రజాప్రతినిధిని అడ్డుకోవడం, ఆయనతో దురుసుగా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగించే పరిణామం. పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా, చట్టం ప్రకారం నిష్పక్షపాతంగా పనిచేయాలి' అని మాదిరెడ్డి నవీన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై వరుసగా కేసులు నమోదు చేయడంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ప్రజా సమస్యలను ప్రస్తావించడం ప్రజాస్వామ్యంలో సహజమైన ప్రక్రియ అని, అలాంటి ప్రశ్నలను అణచివేసేందుకు పోలీసు కేసులను ఉపయోగించకూడదని అన్నారు. 'కాంగ్రెస్

ప్రభుత్వం ప్రతిపక్షాన్ని రాజకీయంగా ఎదుర్కోవాల్సింది ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే కానీ, పోలీసు కేసులు, అరెస్టులు, బెదిరింపుల ద్వారా కాదని' మాదిరెడ్డి నవీన్ రెడ్డి పేర్కొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..

ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, రైతులు, యువత, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో ప్రతిపక్ష నాయకులపై కేసులు, పోలీసు చర్యలతో రాజకీయ ఉద్రిక్తతలకు దారితీయడం సరికాదని అన్నారు.'పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా, చట్టం ప్రకారం నిష్పక్షపాతంగా పనిచేయాలి' అని మాదిరెడ్డి నవీన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై వరుసగా కేసులు నమోదు చేయడంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ నాయకులపై ఉద్దేశపూర్వకంగా లేదా రాజకీయ కక్షతో కేసులు నమోదు చేస్తున్నారని, వాటిపై స్వతంత్రంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, ప్రతి కేసును ఆధారాల తో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి' అని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షం ఎంత ముఖ్యమో ప్రతిపక్షం కూడా అంతే ముఖ్యమని, ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నవీన్ రెడ్డి అన్నారు.

వేం అన్న ఫోటో తో వందమంది ఆడబిడ్డలకు మంగళహారతులు.. సమ్మయ్య గౌడ్ కానుక



- **రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన**
- **వందమంది ఆడబిడ్డలకు మంగళహారతుల ప్లేట్లు బహూకరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు**
- **యువత ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అభినందనీయమన్న సమ్మయ్య గౌడ్**

కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 23:

కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామం రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం

భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. కుంకుమార్చనలో పాల్గొన్న వంద మంది ఆడబిడ్డలకు వేం అన్న చిత్రంతో కూడిన మంగళహారతుల ప్లేట్లను కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆత్మీయంగా బహూకరించారు. ఈ సందర్భంగా ఆడబిడ్డలను పలకరిస్తూ మంగళహారతుల ప్లేట్లను అందజేశారు.గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రతి

కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, పిల్లలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సమ్మయ్య గౌడ్ ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించిన రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. యువత ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ముందుండటం ద్వారా గ్రామంలో ఐక్యత, సేవాభావం మరింత పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమంలో రాక్ స్టార్ యూత్ ప్రెసిడెంట్ సింగని ప్రశాంత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కామగాని సరయ్య, ఉపసర్పంచ్ కంచ శ్రీను, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, వార్డు సభ్యులు సింగని ప్రభాకర్, గంధసిరి సంతోష్, గుండెబోయిన సుధాకర్, నాయకులు సింగని వెంకటేష్, మహేష్, చాంద్ పాషా, అమీర్, శ్రీనాథ్, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

మానకొండూరు చెరువు వద్ద వినాయక నిమజ్జనం ప్రారంభం

కరీంనగర్, వెలుతురు సెప్టెంబర్ 23:

గణనాథుడికి ప్రత్యేక పూజలు

నిమజ్జన కార్యక్రమానికి ముందు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మానకొండూరు చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. భక్తులు, ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చారు. నిమజ్జనం సందర్భంగా ప్రతి ఒక్కరూ అన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా ముగించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వినాయక నిమజ్జనంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రకృతి పరిరక్షణకు సహకరించాలని కోరారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గణనాథుడిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడికి వైభవంగా వీడ్కోలు పలుకుతున్న ప్రజలంతా ఆనందంగా, సురక్షితంగా వేడుకలు ముగించుకోవాలని ఆకాంక్షించారు. వినాయక నిమజ్జనోత్సవాల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అధికారులు, పోలీసులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.

25న హైదరాబాద్‌లో నిమజ్జనం

కరీంనగర్ జిల్లాలో బుధవారం వినాయక నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 25న గణేష్ నిమజ్జనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గణనాథుడిని ప్రార్థించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి ,ట్రైనీ కలెక్టర్ హరిప్రసాద్ ఆర్డిఓ షర్మిల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సినీ నటుడు నాని ట్వీట్‌కు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందన

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

ప్రముఖ సినీ నటుడు నాని తన తాజా చిత్రం 'ది ప్యారడైజ్' (#TheParadise) విడుదల సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ (RTC X Roads) లో ప్రేక్షకులతో కలిసి సినిమా చూసేందుకు అనుమతి కోరుతూ చేసిన విజ్ఞప్తిపై రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు స్పందించారు.ఈ సందర్భంగా మంత్రి గారు ట్వీట్ రిప్లై ఇస్తూ– "తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ తెలుగు చిత్ర పరిశ్రమకు, కళాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో అభిమానులతో కలిసి సినిమాను వీక్షించాలన్న నటుడు నాని గారి ఆకాంక్ష అభినందనీయం. అలాగే మన తెలంగాణకు చెందిన ప్రతిభావంతుడైన యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల చిత్రానికి నాని గారు చూపిస్తున్న అంకితభావం ప్రశంసనీయం ."""అయితే అదే సమయంలో శాంతిభద్రతలు, ప్రజల భద్రత ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య తాంశాలు. నిబంధనలను పాటిస్తామంటూ నాని గారు భద్రత పట్ల చూపిన బాధ్యతను స్వాగతిస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు, ఈ పర్యటనకు సంబంధించి చిత్ర బృందం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తు న్నాం."ప్రజలకు, అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు విభాగం తగిన సమీక్ష జరిపి నిర్ణయం తీసుకుంటుంది. చిత్ర నటుడు నాని గారికి, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కి, చిత్ర బృందానికి మంత్రి గారు శుభాకాంక్షలు తెలియజేశారు.

వినాయక శోభయాత్రలో యువకుడి గొంతు కోసే యత్నం

మాడుగులపల్లి, వెలుతురు సెప్టెంబర్ 23:

నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం లోని కుక్కడం గ్రామంలో మంగళవారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వినాయక శోభయాత్ర ఊరేగింపు జరుగుతున్న సమయం లో ఓ యువకుడిపై కొందరు వ్యక్తులు దారుణంగా దాడి చేసి, గొంతు కోసి హతమార్చేందుకు ప్రయత్నించిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి కుక్కడం గ్రామంలో వినాయక నిమజ్జన శోభయాత్ర వైభవంగా సాగుతోంది. ఊరేగింపు గ్రామంలోని బస్టాండ్ సమీపానికి చేరుకోగానే, పోతపాక సాయి అనే యువకుడిపై కొందరు వ్యక్తులు ఒక్కసారిగా దాడికి దిగారు. తీవ్ర ఆవేశంతో సాయి గొంతు కోసేందుకు యత్నించడంతో అతను తీవ్రంగా

గాయపడ్డాడు.గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే రక్తపుమడుగులో ఉన్న సాయిని చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతను ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. ఈ ఘ టనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పాత కక్షల కారణంగానే ఈ దాడి జరిగిందా? లేక శోభయాత్రలో తలెత్తిన గొడవల వల్ల జరిగిందా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

ఈనెల 25న క్యూర్ పరిధిలో సెలవు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

ఈనెల 25న గణేశ్ నిమజ్జనం సందర్భంగా క్యూర్ పరిధిలో ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈనెల 25కు బదులుగా నవంబర్ 14 రెండో శనివారం పనిదినంగా పేర్కొంటూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

జమ్మూ కాశ్మీర్‌పై మాట్లాడే హక్కు మీకు లేదు..
ఓఐసీ దేశాలకు ఇండియా వార్నింగ్

జమ్మూ కాశ్మీర్ వెలుతురు సెప్టెంబర్ 23:

జమ్మూ కాశ్మీర్ అంశంపై మాట్లాడే హక్కు ఓఐసీ దేశాలకు లేదని ఇండియా తెలిపింది. ఈ అంశంపై స్పందించిన ఐఓసీ తీరును ఇండియా తప్పుబట్టింది. ఈ మేరకు బుధవారం కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ఒక ప్రకటన చేసింది. కుదిరితే తీవ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలని సూచించింది. ప్రస్తుతం ఐక్య రాజ్యసమితి సర్వసభ్య సమావేశం అమెరికాలో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశాల్లో ఓఐసీ తరపున టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ మాట్లాడాడు.దక్షిణాసియాలోని అనేక సమస్యల్ని, వివాదాల్ని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. అయితే, సంబంధం లేకుండా జమ్మూ కాశ్మీర్ అంశం గురించి మాట్లాడటాన్ని ఇండియా తప్పుబట్టింది. జమ్మూ కాశ్మీర్ గురించి మాట్లాడే హక్కు ఓఐసీ కాంటాక్ట్ గ్రూప్‌నకు లేదన్నారు. అంతేకాదు.. జమ్మూ కాశ్మీర్, లదాక్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమని, వీటి విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యాన్ని సహించబోమని విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది.పాకిస్తాన్ చేస్తున్న ఈ ఉద్దేశపూర్వక, తప్పుడు ప్రచారాన్ని నమ్మే బదులు.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలని కేంద్రం సూచించింది. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తుంది అనేందుకు ఆధారాలున్నా యన్నారు.

అనవసర విషయాలపై ఓఐసీ స్పందించి ఆ గ్రూపునకు విశ్వసనీయతను పోగొట్టు కోవద్దని హితవు పలికింది. ఓఐసీ అంటే.. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోపరేషన్. ఇందులో పాకిస్తాన్‌తోపాటు టర్కీ, సౌదీ అరేబియా, అజార్‌బైజాన్, నైగర్ దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

సచివాలయంలో నిలిచిపోయిన ఇంటర్నెట్ సేవలు.. పౌర సేవలకు తీవ్ర అంతరాయం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. దీంతో పలు శాఖల్లో పౌర సేవలు, ప్రభుత్వ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎక్కడి ఫైళ్లు అక్కడే ఆగిపోయాయి. మీడియా సెంటర్, పబ్లిసిటీ సెల్, ఎన్ఆర్ఐ అసిస్టెన్సీ సెల్‌లోనూ ఇంటర్నెట్ పనిచేయలేదు. ఇంటర్నెట్ సేవలు ఒక్కసారిగా నిలిచిపోవడంతో అధికార యంత్రాంగంతో పాటు విజిటర్స్ కూడా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.Geo-graphic Reference రాష్ట్ర సచివాలయంలో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడం ఏంటని ఆయా పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చే విజిటర్స్ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు..? ఇంత పెద్ద వ్యవస్థలో ఇంటర్నెట్

సేవలు పని చేయకపోతే.. రాష్ట్రంలో పరిపాలన ఎలా ముందుకు సాగుతుందని ప్రశ్నిస్తున్నారు.

'బెంగాల్లో రీపోలింగ్ పెట్టాలి'..
'సర్' వివాదం వేళ మమతా బెనర్జీ

ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' (SIR) అంశంలో ఎన్నికల సంఘం నిర్ణయాల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ (Mamata Banerjee) స్పందిస్తూ.. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా, ఈసీ అక్రమాలకు పాల్పడ్డాయని ఇప్పుడు రుజువైందన్నారు. పాత ఓటర్ల జాబితాతో రాష్ట్రంలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఈసీ జ్ఞానేశ్కుమార్ను అరెస్టు చేయాలన్నారు. ఈ వ్యవహారంపై చర్చించేందుకు 'ఇండియా' కూటమి త్వరలోనే సమావేశమవుతుందని వెల్లడించారు. మరోవైపు.. శివసేన (యూబీటీ) చీఫ్, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే (Uddhav Thackeray) సైతం తమ రాష్ట్రంలో మళ్ళీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఇదీ చదవండి: 'సర్'పై అసమ్మతి అంటూ కథనాలు..

స్పష్టతనిచ్చిన ఈసీ

విపక్షాల ఆరోపణలను భాజపా (BJP) తప్పుపట్టింది. అధికారిక చర్చల్లో ఎన్నికల కమిషనర్లు భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారంటూ వచ్చిన కథనాలు.. ఈసీ (Election Commission) ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తోందనడానికి నిదర్శనమని తెలిపింది. ఎన్నికల సంఘం, ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయంటూ ఆరోపిస్తున్న

ప్రతిపక్షాలన్నీ నేడు స్వీయ ఉచ్చులో చిక్కుకున్నాయని భాజపా అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర వ్యాఖ్యానించారు. “ఓట్ల తొలగింపుతోనే బెంగాల్లో భాజపా గెలిచిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అవే నిజమైతే.. పెద్దమొత్తంలో ఓట్లు తొలగించిన 20 స్థానాల్లో.. భాజపా కేవలం ఆరు చోట్ల విజయం సాధించింది. ఓట్ల చోరీకి పాల్పడి ఉంటే.. సగానికిపైగా స్థానాలను ఎలా కోల్పోయాం?" అని ప్రశ్నించారు.

'మా గణేశుడిని మొక్కుకున్నది ఒక్కటే'..
ఖైరతాబాద్ వినాయకుడి సేవలో కేటీఆర్.. వీడియో

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 23:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకున్నారు. కేటీఆర్ ఖైరతాబాద్ శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.రాజకీయ వార్తలు చదవండి ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా గణేశుడిని మొక్కుకున్నది ఒక్కటే.. తెలంగాణ అంతటా, భారతదేశమంతటా సమృద్ధిగా వర్షాలు పడాలే. రైతులు బాగుండాలే.. హైదరాబాద్‌లో అందరూ కూడా కులాలు, మతాలు, వర్గాలన్నింటికీ అతీతంగా కలిసి మెలిసి ఉండాలి. శాంతిభద్రతలు బాగుండాలి. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి.. పండుగలు అప్పుడప్పుడు వస్తాయి..

కాబట్టి పండుగలప్పుడైనా అందరూ కలిసి కట్టుగా పిల్లాపాపలతో, కుటుంబసభ్యులతో బాగుండాలని కోరుకుంటున్నా. జై బోలో గణేశ్ మహారాజ్ కీ జై.. అంటూ ముగించారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, ఇతర బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

తీరం తాకిన తీవ్ర వాయుగుండం.. ఏపీలో ఈ జిల్లాలకు భారీ వర్షాలు, 75 కి.మీ వేగంతో గాలులు!

విశాఖపట్నం వెలుతురు సెప్టెంబర్ 23:

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్ర తీరాన్ని తాకింది. గడిచిన ఆరు గంటల్లో గంటకు సుమారు 6 కిలోమీటర్ల వేగంతో కదిలిన ఈ వాయుగుండం బుధవారం అర్ధరాత్రి సమయంలో శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం సమీపంలో తీరం తాకినట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. 3 గంటల పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తీవ్ర వాయుగుండం విశాఖపట్నం–గోపాల్‌పూర్ మధ్య కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని అంతకుముందు IMD అంచనా వేసింది.తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో వాతావరణ పరిస్థితులు మరింత ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో రాత్రి వేళల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. IMD కూడా సెప్టెంబర్ 23, 24 తేదీల్లో కోస్తాంధ్రలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలకు హెచ్చరికలు జారీ చేసింది.

విశాఖలో భారీ వర్ష సూచన

తీవ్ర వాయుగుండం ప్రభావంతో విశాఖపట్నం నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే తీర

ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

60–75 కిలోమీటర్ల వేగంతో గాలులు

తీరం దాటే సమయంలో, ఆ తర్వాత కూడా ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. గాలుల వేగం గంటకు 60 నుంచి 75 కిలోమీటర్ల వరకు ఉండొచ్చని అధికారులు హెచ్చరించారు. IMD బులెటిన్‌లో ఉత్తరాంధ్ర తీరంలో 30–35 నాట్స్ గాలులు, గంటకు 40 నాట్స్ వరకు గాలివానల వేగం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తీవ్ర వాయుగుండం ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు స్థానిక అధికారుల సూచనలను పాటించాలని కోరుతున్నారు. కీలకమైన సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. వర్షాల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, బలహీన నిర్మాణాలకు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికార యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు. తీవ్ర వాయుగుండం దృష్ట్యా విపత్తుల సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ 112, 1070, 1800-425-0101 టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది.

H-1B ఫ్రాడ్‌పై అమెరికా దర్యాప్తు ముమ్మరం.. ఐటీ కంపెనీల్లో ఆందోళన

- **H-1B వీసాల్లో 20 బిలియన్ డాలర్ల భారీ మోసం జరిగిందన్న అమెరికా**
- **తమ దర్యాప్తులో ఈ విషయం వెల్లడైందని, అరెస్టులు తప్పవని హెచ్చరిక**
- **కాగ్నిజెంట్, క్లౌడెరా వంటి కంపెనీల PERM ఫైలింగ్‌లపై ఇప్పటికే సస్పెన్షన్**
- **H-1B నిబంధనలను కఠినతరం చేస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్**
- **అమెరికా చర్యలతో భారతీయ టెక్కీలు, ఐటీ కంపెనీల్లో తీవ్ర ఆందోళన**

అమెరికాలో ప్రకంపనలు సృష్టిస్తున్న H–1B వీసాల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. H–1B సహా ఇతర ఫారిన్–లేబర్ ప్రోగ్రామ్‌లలో ఏకంగా 20 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1.8 లక్షల కోట్లకు పైగా) భారీ మోసం జరిగినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందని అమెరికా కార్మిక శాఖ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆంథోనీ డి'ఎస్పోసిటో సంచలన ఆరోపణలు చేశారు. ఈ మోసాలపై కేసులు నమోదు చేస్తున్నామని, త్వరలోనే అరెస్టులు ఉంటాయని ఆయన హెచ్చరించారు. వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ నేతృత్వంలోని వైట్ హౌస్ టాస్క్‌ఫోర్స్‌తో కలిసి జరిపిన పరిశీలనలో ఈ భారీ మోసం వెలుగు చూసిందని ఆంథోనీ డి'ఎస్పోసిటో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X'లో పేర్కొన్నారు. "మేము చర్యలు తీసుకుంటున్నాం. కేసులు సిద్ధమవుతున్నాయి. సంకెళ్లు బిగించబోతున్నాం," అని ఆయన తన పోస్టులో తీవ్రంగా హెచ్చరించారు. అయితే, ఈ 20 బిలియన్ డాలర్ల సంఖ్యను ఎలా లెక్కించారనే దానిపై స్పష్టమైన ఆడిట్ నివేదిక గానీ, కేసుల వారీగా వివరాలు గానీ, కోర్టు ఫైలింగులు గానీ ఇంతవరకు బహిర్గతం కాలేదు. ఈ ఆరోపణలకు సంబంధించి ఏ కంపెనీలు లేదా వ్యక్తులపై కేసులు ఉన్నాయో కూడా డి'ఎస్పోసిటో వెల్లడించలేదు.

దర్యాప్తు ముమ్మరం.. కంపెనీలపై చర్యలు

H–1B వీసా ప్రోగ్రామ్, పర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ (PERM) వ్యవస్థలో జరుగుతున్న మోసాలు, మానవ అక్రమ రవాణాపై అమెరికా కార్మిక శాఖ ఇన్స్‌పెక్టర్ జనరల్ కార్యాలయం జూలై 8, 2026న అధికారికంగా దర్యాప్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా నకిలీ దరఖాస్తులు, బలవంతపు వేతన వసూళ్లు, తక్కువ జీతాలకు విదేశీ ఉద్యోగులను నియమించుకోవడం వంటి అంశాలపై దృష్టి సారించారు. ఈ దర్యాప్తులో భాగంగా ఇప్పటికే పలు కీలక టెక్నాలజీ కంపెనీలపై చర్యలు తీసుకున్నారు. సెప్టెంబర్ 8న ప్రముఖ ఐటీ సంస్థలు కాగ్నిజెంట్, క్లౌడెరాల PERM ఫైలింగ్‌లను సస్పెండ్ చేశారు. ఈ కంపెనీలకు సంబంధించిన H–1B వీసాల ప్రాసెసింగ్‌ను కూడా నిలిపివేసినట్లు

వార్తలు వచ్చాయి. 2026 జూన్ 30 నాటికి కాగ్నిజెంట్ 3,510 H–1B వీసాలను పొందినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి.

కఠిన నిబంధనలు.. ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్

ఈ వ్యవహారంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తీవ్రంగా స్పందించారు. H–1B ప్రోగ్రామ్‌ను దుర్వినియోగం చేస్తున్న కంపెనీలపై కఠిన చర్యలు తీసుకునేలా సెప్టెంబర్ 18న ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. దీని ప్రకారం, H–1B వీసా స్పాన్సర్ చేస్తున్న కంపెనీ గతంలో అమెరికన్ ఉద్యోగులను తొలగించిందా లేదా భవిష్యత్తులో తొలగించే ప్రణాళికలు ఉన్నాయా అనే దానిపై విచారణ జరుపుతారు. పాత లేబర్ కండిషన్ అప్లికేషన్లను కూడా పునఃసమీక్షించాలని ఆదేశించారు. దీంతో పాటు, కొన్ని H–1B వీసాల జారీకి తప్పనిసరిగా 100,000 డాలర్లు చెల్లించాలన్న నిబంధనను మరో 12 నెలల పాటు పొడిగించారు. ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల నిజానిజాలు కోర్టు విచారణలో తేలిన తర్వాతే పూర్తి స్పష్టత రానుంది.

ప్రథమ వర్ధంతి

రచయిత, తెలంగాణ చరిత్ర పరిశోధకులు, సాహితీవేత్త, అధ్యయనశీలి

కీ.శే. కొంపెల్లి వెంకట్ గౌడ్ వర్ధంతి సభ

తేదీ : 25-09-2026 శుక్రవారం

సమయం: ఉ॥ 10 గం॥ల నుంచి మ॥ 2 గల॥ల వరకు.

వేదిక : సుందరయ్య విజ్ఞాన కేంద్రం - షోయబ్ హాల్

అడ్రస్: బాగ్ లింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ

ఇట్లు

కొంపెల్లి వెంకట్ గౌడ్ మిత్ర బృందం

CONT: 9848034991, 9963587898, 9949652024, 7013901466

WORK DAYS
Friday • Saturday
Sunday • Selected Holidays

FLEXIBLE SHIFTS

10:00 AM – 4:00 PM — Male & Female Candidates

2:00 PM – 10:00 PM — Male & Female Candidates May Apply*

*Late-shift deployment will be subject to applicable statutory safety requirements and candidate consent.

18+ Students
Undergraduates
Graduates
Job Seekers

MULTIPLEX LOCATIONS & VACANCIES (ESP)

S.No.	Property Name	Location	Designation	Required
1	AMB	Hyderabad	ESP	50
2	AMB	Banglore	ESP	40
3	ART	Hyderabad	ESP	25
4	AAA	Hyderabad	ESP	10
5	AAA	Vizag	ESP	20
6	RADHIKA	ECIL	ESP	11
7	CINEMART	RC PURAM	ESP	10
8	MJR	NARAPALLY	ESP	15
9	M-CUBE	ATTAPUR	ESP	10
10	CINEPLANET	KOMPALLY	ESP	15

S.No.	Property Name	Location	Designation	Required
11	CINEPRIDE	MOOSAPET	ESP	15
12	SHA	CHINTAL	ESP	5
13	INDRA NAGENDRA	KARMANGHAT	ESP	3
14	KONARK	DSNR	ESP	10
15	RAJLAXMI	UPPAL	ESP	6
16	JYOTHI	RC PURAM	ESP	5
17	MUKUND	MEDCHAL	ESP	5
18	TARAKARAMA	KACHIGUDA	ESP	5
19	SUPER	BALAPUR	ESP	10
	TOTAL VACANCIES			270

WHAT YOU'LL DO

- Guest assistance & customer service
- Ticketing and queue management
- F&B support (Food & Beverages)
- Theatre operations
- Help create a great movie-going experience for all patrons

EARN PART-TIME INCOME
Payment based on actual hours worked and processed fortnightly, subject to applicable minimum wages and statutory requirements.

GAIN REAL CINEMA INDUSTRY EXPERIENCE
Be part of an exciting and dynamic industry.

CERTIFICATE OF WORK EXPERIENCE
Certificate of Work Experience / Participation may be provided on successful completion*.

WORK CLOSE TO YOUR HOME
Opportunity to work at a cinema closer to your home, subject to availability.

APPLY NOW

Send Your CV to
s9guru@gmail.com

Contact:
Ashwin
98491 94366

Kindly share this info with job aspirants for Part time Job in Multiplexes

CINEMA BRINGS US TOGETHER

Good People Create Great Experiences!

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com